సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి అక్టోబర్ సోమవారం 31 - ఆదివారం 6 నవంబర్, 2016 సంపుటి : 2 సంచిక 6 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

వివరాలు 2లో...

కృష్ణానది చెంతనే మందడం... అయినా తప్పదు గొంతెండడం

వివరాలు 3లో...

సత్యవతి కథలు

వివరాలు 4లో...

పొద్దుపోయి తింటే రోగ నిరోధశక్తి ఎలా నశిస్తుంది?

వివరాలు 5లో...

విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత

వివరాలు 8లో...

జర్నలిజం అంటే ఏమిటి ?

## పచ్చదనం,పరిశుభ్రంపై సీఎం టెలికాన్ఫరెన్స్



**రాజవాధి ప్రతినిధి, విజయవాడ:** పచ్చదనం-పరిశుభ్రతపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం తన నివాసం నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 6 వారాల కార్యక్రమాలతో అద్భుత ఫలితాలు వచ్చాయని, డెంగీ కేసులు 1,377 నుంచి 122 వరకు తగ్గాయన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో 3.5 లక్షల దోమతెరలు పంపిణీ చేశామని, దోమలపై దండయాత్రలో 2లక్షల మంది ఉపాధ్యాయులు పాల్గనడం సంతోషం కలిగించిందన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో రెండో దశ నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలను సమాయత్తం చేయాలని నేతలు, అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. స్వచ్ఛమైన ఆలోచనలతో అమలు చేస్తే స్వచ్ఛభారత్ విజయవంతమవుతుందన్నారు.

**12 నుంచి చంద్రబాబు అమెరికా పర్యటన**

వచ్చే నెల 12వ తేదీ నుంచి 22వరకు సీఎం చంద్రబాబు అమెరికాలో పర్యటించనున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా ఆయన పర్యటన కొనసాగనుంది. ఈ సందరరేగా ఆయన అక్కడి ఎన్నారైలతో సమావేశమై ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, వనరులతోపాటు పెట్టుబడులకు గల అవకాశాలను వివరిస్తారు.

## ముందు చూపులేని మావోయిస్టులు

### సెల్ఫీలతో అడ్డంగా దొరికిపోయారు



**రాజధాని డెస్క్, విజయవాడ :** అజ్ఞాతంలోని మావోయిస్టులు ముందు చూపులేకుండా ప్రవర్తించారు. ఆండ్రాయిడ్ సపోర్టు మొబైల్స్ వాడకంతో అడ్డంగా దొరికిపోయి, అతిపెద్ద ఉపద్రవాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. మావోయిస్టులు కార్యాచరణ ప్రణాళికల కోసం రాకెట్ లాంచెర్లు, లాప్‌టాప్‌లు, ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు వాడుతున్నారు. చిన్న స్థాయి మావోయిస్టులయితే సెల్ఫీలు దిగుతూ,ఫోన్లలో ఆడుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు. ఆంధ్ర-ఒడిశా సరిహద్దుల్లోని ప్రత్యేక జోన్ కమిటి రామచంద్రరెడ్డి అలియాస్ చలపతి, అతని భార్య అరుణ మరో ముఖ్యనేత సెల్ఫీలు తీసుకోవడంతో లేటెస్ట్ ఫోటోలతో వారంతా పోలీసులకు దొరికిపోవడమే కాకుండా, కేడర్‌లోని 30 మందిని కోల్పోయారు. ఆండ్రాయిడ్ ఫోన్లతో వారిని పోలీసులు ట్రాక్ చేయడం సులువయ్యింది. సోమవారం నుంచి గురువారం వరకు ఒడిశాలోని మల్కాన్ గిరి జిల్లాలో ఇరురాష్ట్రాల సరిహద్దుల్లో వారు గాలింపు చర్యలు చేపట్టి మావోయిస్టులను ఏరిపారేశారు. మొబైల్ల పోన్లను స్విచ్ఛాఫ్ చేస్తే చాలు ఎవరూ పసిగట్టలేరనుకోవడం మావోయిస్టుల పాలిట శాపం అయ్యింది. నిజానికి వీరికి స్విచ్ఛాఫ్ చేసి వెంటనే ఆన్ చేయంగానే చార్జింగ్, సమయం చూపుతుందన్న విషయం మరచారు.

ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్‌లో ఇంజనీర్, ఆంధ్రాయూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ జీఎస్ఎన్ రాజు, విద్యుత్ అయస్కాంతం, యాంటిన్నాలపై విస్తృతమైన పరిశోధనలు చేశారు. మొబైల్ ఫోన్లు ఆపి ఉంచినప్పటికీ ఆయా నెంబర్లకు బయట నుంచి వచ్చే కాల్సు తెలుస్తాయని, వాటి సిమ్‌లకు ఆండ్రాయిడ్ వ్యవస్థ అనుసంధానమైనందున శాటిలైట్‌తో వాటిని ట్రాక్ చేయవచ్చని, బ్యాటరీ తీసివేస్తేనే పూర్తిగా ఫోన్లు పనిచేయబోవని ఆయన తెలిపారు. మావోయిస్టులతో అనునిత్యం సంభాషణలు జరుపుతున్నవారి ఫోన్లను ట్రాక్ చేయడం ద్వారా వారి కదలికలను పోలీసులు ఎప్పటికప్పుడు పసిగట్టగలిగారు. పోలీసుల వద్దనున్న అత్యాధునిక జీపీఎస్ వ్యవస్థతో వారి ఉనికిని తెలిపింది. పశ్చిమ కనుమల్లోని పర్వతశ్రేణుల్లో మొబైళ్లకు సిగ్నల్స్ అందుతాయి. అక్కడి నుంచి ఫోన్లు వినియోగించినా ప్రత్యర్థులు పట్టుకోలేదన్న అతివిశ్వాసంతో మావోయిస్టులు కోలుకోలేని విధంగా నష్టపోయారు.

## చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు



**రాజధాని ప్రతినిధి - రాయపూడి :** చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, నాబార్డు సంయుక్తంగా రాయపూడి, లింగాయపాలెం గ్రామాలలో రెండు రోజులపాటు అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించారు. అక్టోబరు 24,25 తేదీల్లో సాయంత్రం 6 నుంచి 8 గంటలవరకు అవార్డ్ కళాజాత, ప్రకాశం జిల్లా వారిచే నాటికలు ప్రదర్శించారు. ప్రజలకు బ్యాంకు ఖాతాల ఆవశ్యకత, 18 నుంచి 40 సంవత్సరాల వరకు కేంద్రం ప్రకటించిన అటల్ పెన్షన్, 60 ఏళ్లు నిండిన వారికి రూ.1000 ల నుండి రూ.5000 వరకు పెన్షన్ సదుపాయం, కేవలం రూ.12 లకు రూ. 2 లక్షల వరకు ప్రధాన మంత్రి సురక్ష భీమాయోజన, రూ.330 సంవత్సరానికి ఒకసారి ప్రీమియంతో రు.2లక్షల ప్రధాన మంత్రి జీవన జ్యోతి జీవిత భీమా పాలసీల గురించి కళాజాతి బృదం హాస్యభరితమైన నాటికల ద్వారా తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ యం. హెచ్. కాషాని, ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సురెన్స్ మేనేజర్ నవీన్ పాల్గొని బ్యాంకు ఖాతాలు, ఇన్సురెన్స్ పథకాలు గురించి ప్రజలకు తెలియజేశారు.

## ఈడుపుగల్లు రైతులు హీరోలు

**రాజధాని ప్రతినిధి, ఈడ్పుగల్లు :** వ్యవసాయాధికారులు,శాస్త్రవేత్తలు, చట్టాలు, ప్రభుత్వం చేయలేని నకిలీ విత్తనాల నష్ట పరిహారం రైతులే సంఘటితంగా సాధించుకొన్నారు. సుమారు 150 ఎకరాల్లో నాటిన ఎన్.టి.ఆర్.మసూరి వరి విత్తనాలు నకిలీవని విక్రయదారుడైన ఉప్పాల ప్రసాద్ చేత ఒప్పించారు. అందుకోసం విక్రేతదారుని ఈడుపుగల్లు పంచాయితీ కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం అయిదు గంటలు వరకు నిర్బంధించి, నష్టపరిహారాన్ని రాబట్టారు.

కృష్ణాజిల్లా ఘంటశాల మండలం, ఘంటసాల పాలెంకు చెందిన ఉప్పాల ప్రసాద్ అనే వ్యక్తి వద్ద వరి వంగడాలున్నాయని తెలుసుకొని, అతనికి పరిచయస్తుడైన ఈడుపుగల్లు రైతు శ్రీనివాసరావును పంపి ఉప్పాల ప్రసాద్ నుంచి విత్తనాలు తెప్పించుకొన్నారు. శ్రీనివాసరావు ఘంటసాల వెళ్ళినప్పుడు యన్.టి.ఆర్.మసూరి రకం శ్రేష్ఠమైనదని "యూ ట్యూబ్ " లో చూపించి,సుమారు 50 ఎకరాలకు సరిపోయే విత్తనాలు ఇచ్చి పంపారు. ఎన్.టి.ఆర్. మసూరి పంటకాలం 150 రోజులని ఉప్పాల ప్రసాద్ మధ్యవర్తిగా వెళ్ళిన శ్రీనివాసరావుకి తెలపడంతో జూన్ మొదటి వారంలో నీరుపోసి, జులైలో నాట్లు వేశారు. విత్తన విక్రేత ప్రసాద్ చెప్పిన ప్రకారం అక్టోబర్ చివరుకు కోతకు సిద్ధం కావాలి.అయితే ఆ పైరులో అప్పటికి పొట్ట ఏర్పడలేదు. కంగారు పడిన రైతులు పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ దృష్టికి ఈ విషయం తెచ్చారు. అక్టోబరు 24న ఘంటశాల పరిశోధన స్థానం వరి శాస్త్ర శాస్త్రవేత్త డా॥ నాగేంద్ర రావు, రిటైర్డ్ శాస్త్రవేత్త వరప్రసాద్‌లు ఆ పొలాలను పరిశీలించి, ఇది శాస్త్రీయంగా విడుదలైన విత్తనం కాదని, ఇంకో నెల రోజులు వరకు కోతకు వచ్చే అవకాశం లేదని తేల్చి చెప్పారు.

విత్తనాలు అమ్మిన ఉప్పాల ప్రసాద్‌ను సంప్రదించగా తెనాలికి చెందిన జాలాది రాంబాబు అనే రైతు విత్తనాన్ని తయారు చేసి, తనకు ఇచ్చారని, చెప్పటంతో, అక్టోబరు 26న తెనాలి ప్రాంతానికి చెందిన జాలాది రాంబాబును, విత్తనాలు అమ్మిన ఘంటసాల పాలెంకు చెందిన ఉపాల ప్రసాద్‌ను ఈడుపుగల్లు రప్పించారు. పొరపాటు జరిగిందన్న విషయాన్ని ఆ ఇద్దరూ అంగీకరించారు.



**ఎన్‌టీఆర్ మసూరి నకిలీ విత్తనాలు అమ్మిన ముప్పాడ ప్రసాద్, దేవాది రాంబాబును ఈడ్పుగల్లు పంచాయితీ కార్యాలయంలో నిర్బందించిన దృశ్యం**

దీంతో నష్ట పరిహారం చెల్లించమని బాధితులు డిమాండ్ చేశారు. విత్తన విక్రేత పొరపాటు జరిగిందని, నష్టపరిహారం చెల్లిస్తానని పత్రికల వారి సమక్షంలోనే అంగీకరించారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు మండల పరిషత్ అధ్యక్షులు దేవినేని రాజా,నీటి సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు. ఎన్.టి.ఆర్. మసూరి అనేది ప్రభుత్వాధీనంలోని శాస్త్రవేత్తలు రూపొందించినది కాదు..చట్టం చేయలేని పనిని ఈడ్పుగల్లు రైతులు చేయడం హర్షించదగ్గ విషయం. నకిలీ విత్తన విక్రేతలకు ఈ సంఘటన ఓ గుణపాఠం కావాలి. నకిలీ విత్తనాలతో నష్టపోతున్న రైతులకు ఈడుపుగల్లు మార్గ దర్శకం కావాలి.

**- దాసరి ఆళ్వారస్వామి**

## ఈవారం రాజధాని

- ఆదాయపు పన్ను రాయితీ కల్పించండి : కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీకి రాజధాని రైతుల వినతి
- ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కృషి : ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ హిదాయత్
- రాజధాని ప్రాంత పరిరక్షణకు కమిటీ : రఘువీరారెడ్డి
- వెలగపూడి సచివాలయంలో ఉద్యోగుల ఆహారశాలలోని ఏర్పాట్లను పరిశీలించిన ఆర్థిక శాఖ కార్యదర్శి ఎం. రవిచంద్ర
- వచ్చే నెల 18వ తేదీలోగా 10వ తరగతి రాయబోయే విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించాలి.. ఏపీ ప్రభుత్వ పరీక్షల విభాగం (ఎస్.ఎస్.సీ బోర్డు)
- రాజధాని నిర్మాణంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలి.. ఏపీ వైకాపా అధికార ప్రతినిధి అంబటి రాంబాబు
- త్వరలో 4.70 లక్షల కొత్త రేషన్ కార్డులు.. పౌరసరఫరాల శాఖ మంత్రి పరిటాల సునీత
- ఆర్‌టీసీని ప్రైవేటీకరించే ఉద్దేశం లేదు.. విజయవాడలో ఆర్‌టీసీ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి శాద్దా రాఘవరావు

## సమస్యల వలయంలో గుంటూరు

- విదేశీటూర్లు, నిర్మాణపనుల్లో ముఖ్యమంత్రి
- నిర్లిప్తంగా అధికారులు : ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా



**రాజధాని ప్రత్యేక ప్రతినిధి, గుంటూరు :** రాజధాని ప్రత్యేక ప్రతినిధితో ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా మాట్లాడుతూ రాష్ట్రంలో విజయవాడ, గుంటూరు జంట నగరాల్లాంటివని, కాని వాటి సమస్యలను ప్రభుత్వం గాలికి వదిలేసిందని గుంటూరు తూర్పు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా విమర్శించారు. రాజధానిగా అమరావతి పట్టణాన్ని ప్రకటించినప్పటికీ, గుంటూరు పట్టణంపై రాజధాని ప్రభావం ఎక్కువగా పడిందని, తత్ఫలితంగా రోజురోజుకు ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విదేశీ టూర్లు, నిర్మాణపనులకే పరిమితమై స్థానిక సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలను నివారించడంలో అధికారులు ఉదాసీనత ప్రదర్శిస్తున్నారని ముస్తఫా ఆరోపించారు. పట్టణంలోని తాగునీటికోసం రూ. 400కోట్లు విడుదల అయ్యాయని, అయితే ఇంతవరకు పనులు ప్రారంభించలేదన్నారు. విజయవాడ-గుంటూరు మధ్య భూగర్భ డ్రైనేజీకి రూ. 960 కోట్లు మంజూరైనప్పటికీ పనులు జరగలేదని, నిధులు ఏమయ్యాయని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకుండటంతో వర్షాకాలం గుంటూరు 2 టౌన్ నుంచి వన్‌టౌన్‌కు నీరు ప్రవహించి కాలనీలు మునిగిపోయి ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు అన్నీ ఇన్నీకావని, అవసరమైన వెంటిలేటర్లు లేక ప్రతిరోజు ఇద్దరుముగ్గురు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన కనీసం 10 వెంటిలేటర్లు ఏర్పాటు చేయాలని, పడకలు చాలక ఇద్దరిద్దరు ఒక బెడ్‌పై పడుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది చాలా తక్కువగా ఉన్నారని, అందువల్ల వెంటనే సిబ్బంది నియామకాలు జరపాలన్నారు. రోగుల సంఖ్య పెరుగుతుండటంతో కనీసం 20 ఎకరాల్లో పెద్ద ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలని ముస్తఫా డిమాండు చేశారు. నియోజవర్గ నిధులను ప్రతిపక్ష ఎమ్మెల్యేలక కేటాయించకపోవడం దారుణమన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హయాంలో ఇలా జరగలేదన్నారు. గుంటూరు పట్టణంలో బి.పారం పట్టాలున్న ఇళ్లు చాలా ఉన్నాయని, వీటిని క్రమబద్ధీకరించాలన్నారు. బీజేపీ,తెలుగుదేశం పార్టీలు ప్రత్యేక హోదాకు తిలోదకాలిచ్చాయని దుయ్యబట్టారు. ప్రత్యేక హోదాతోనే రాష్ట్రం ప్రగతి బాట పడుతుందని, వైసీపీ ఈ విషయంలో పోరుబాటకు సిద్ధంగా ఉందన్నారు.

భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపం అన్నారు. ముస్లిం వివాహాల్లో ప్రభుత్వ జోక్యం దగదని, ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేయాలనుకోవడం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకం అన్నారు. ట్రిపుల్ తలాక్ పై ప్రభుత్వ జోక్యం తగదన్నారు. రాజధాని వార్తలు పాఠకులకు ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.





## శంకుస్థాపన సభకు వర్షం కష్టాలు

### తడిసి ముద్దైన కార్యకర్తలు, ప్రజలు

**రాజధాని ప్రతినిధి-గుంటూరు :** రాజధాని అమరావతి నగరానికి శాశ్వత భవనాల శంకుస్థాపన కార్యక్రమానికి వర్షం కష్టాలు తెచ్చిపెట్టింది. శంకుస్థాపన కార్యక్రమాలు అరగంట అలస్యంగా ప్రారంభమయ్యాయి. తొలుత వెంకయ్యనాయుడు అనంతరం ముఖ్య అతిథి అరుణ్‌జైట్లీ ప్రసంగించారు. సీఎం చంద్రబాబునాయుడు ప్రసంగిస్తున్న సమయంలో హఠాత్తుగా మేఘాలు కమ్మి భారీ వర్షం కురిసింది. దీంతో సభంతా కకావికలమైంది. కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు, ప్రజలు అరుపులు కేకలతో పరిగెత్తారు. ఒక పక్క వర్షం కురుస్తుండగానే చంద్రబాబు తన ప్రసంగాన్ని కొనసాగించారు. అయితే వర్షం ఏ మాత్రం తగ్గకపోవడంతో ఏపి రాజధాని అంశాలను ఆంగ్లంలో అరుణ్‌జైట్లీకి వివరించారు. అయితే ఈలోగా కుంభవృష్టి కొనసాగుతుండటంతో సభాప్రాంగణం, సందర్శకులకు ఏర్పాటు చేసిన టెంట్లుతడిసి ముద్దై ఎక్కడికక్కడ కూలిపోయే పరిస్థితి నెలకొంది. వర్షం కారణంగా ఆ ప్రాంతం మొత్తంబురదగా మారడంతో అక్కడికి వచ్చినా వాహనాలన్నీ ఇరుక్కుపోయాయి.

సభముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు వర్షంలోనే వాహనాల్లోకి ఎక్కిరోడ్డు మార్గంలో విజయవాడ చేరుకున్నారు. హెలిక్యాప్టర్‌కు వాతావరణం అనుకూలించచక పోవడంతో రోడ్డు మార్గంలో చేరుకునే పరిస్థితి నెలకొంది. అయితే సభాకార్యక్రమం ముగిసిన కొన్ని గంటలపాటు వాహనాలు పొలాల్లో ఇరుక్కుపోయాయి. వాటిని తీయడానికి వీలు కాలేదు. దీంతో జిల్లా కలెక్టర్ కాంతిలాల్‌దండే, పోలీసు అధికారులు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి ప్రజలను తుళ్ళూరు ప్రధాని రహదారి వరకు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన డ్వాక్రా మహిళలు, పాఠశాల విద్యార్థులు వర్షంలో పూర్తిగా తడిసి ముద్దై ఎటు వెళ్ళాలో తెలియక ఆందోళనకు గురయ్యారు. వారు వచ్చిన వాహనాలన్నీ బురదలో ఇరుక్కుపోవడంతో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. అర్ధరాత్రి వరకు వాహనాలకు రోడ్డుపైకి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఒంటిపై ఉన్న దుస్తులతోపాటు సెల్‌ఫోన్లు తడిసిపోవడంతో తమ వారికి సమాచారం అందించేందుకు కూడా అవకాశం లేకుండా పోయింది. దూర ప్రాంతాల నుంచి సభకు వచ్చిన మహిళలు బిక్కుబిక్కుమంటూ వర్షానికి పూర్తిగా తడిసి వణుకుతూ సహాయం కోసం ఎదురుచూశారు. రాయపూడికి చెందిన కొందరు గ్రామస్తులు ఆశ్రయించ్చినప్పటికీ వేల సంఖ్యలో వచ్చిన డ్వాక్రా మహిళలు, పాఠశాల విద్యార్థులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు వర్షం దెబ్బకు దిమ్మరపోయారు.

మధ్యతరగతి కుటుంబాలకు శుభవార్త
రూ.15 లక్షల నుంచి 20 లక్షలల్లో అపార్ట్‌మెంట్ కొనాలనుకుంటే సంప్రదించండి
96768 44442

సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక
రాజధాని వార్తలు క్లాసిఫైడ్స్ - రూ.500/- మాత్రమే
94406 62699, 96768 44442

# రాజధాని వార్తలు

కలం

## ఎవరికోసం చంద్రన్న దళిత బాట ?

ఎవరికోసం దళిత బాట ? ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళిత బాట ఎందుకు పట్టినట్లు.. ఇక్కడ జాతీయ వాదం లేదు.. కులాల కుంపట్లు, మతమౌఢ్యం రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రస్తుత నేతలను జాతిని ఏకం చేస్తారనుకోవడం కేవలం అత్యాశే... దళితులతో కార్యక్రమాలు ఏర్పాటు చేసి వాడల్లోని ముఖ్యులతో మంత్రులు ఫొటోలు దిగి, రాబోయే ఎన్నికలకు మచ్చిక చేసుకోవడమే వాళ్ల ఎజెండా.. అలా కాకుండా దళిత నిధులపై వారు శ్వేతపత్రం అందించగలరా ? వారిలో అవగాహన కలగచేస్తారా ? ఏం చేయాలనుకొని ప్రభుత్వం దళితవాడల బాట పట్టిందో ముందు తెలియచెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే తూ... తూ మంత్రంగా కార్యక్రమాన్ని జరిపించి వెనక్కి వెళ్లిపోవడమేనా అనేది స్పష్టం చేయాలి.

దళితుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రారంభించినా అవి క్షేత్రస్థాయిలో లబ్ధి దారులకు చేరటం లేదు. నిజానికి దళితుల నిధులను ఖర్చు చేయడంలో ప్రభుత్వం తీవ్రంగా అలసత్వం ప్రదర్శిస్తోందని కాగ్ తప్పుపట్టింది. 2014-15ల్లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కు కేంద్రం రూ.7,340 కోట్లు కేటాయించాల్సి ఉండగా, కేవలం రూ. 4,576 కోట్లే కేటాయించింది. సాంఘిక సంక్షేమ శాఖ లాంటి ముఖ్యమైన శాఖల్లో రూ. 830 కోట్లు ఖర్చు పెట్టనేలేదని కాగ్ అక్షింతలు వేసింది. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను వారివారి జనాభా దామాషాలో ఏపీ ప్రభుత్వం కేటాయించలేదు. 2014-15 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ ఉప ప్రణాళికకు ప్రణాళికా వ్యయంలో 17.10 శాతం నిధుల కేటాయింపులకు గాను 16 శాతం కేటాయించారు. ఎస్సీ ఉపప్రణాళికలో రూ. 1,418.59 కోట్లు తిరిగి వినియోగంలోకి తేవడం ద్వారా మన ప్రభుత్వం అసమర్థతను చాటుకుంది. 2015-16 బడ్జెట్‌లో ఎస్సీ సబ్ ప్లాన్‌కు రూ. 6,575 కోట్లు రావాల్సి ఉండగా, రూ.697 కోట్లకు కోత విధించింది. దీనిలోని రూ. 3,710 కోట్లు దళిత పథకాలకు కేటాయించి, రూ. 2,168 నిధులను ఇతర పథకాలకు మళ్లించడం, రూ. 335 కోట్లను ఖర్చు చేయకుండా మురగబెట్టడం ప్రభుత్వ ఉదాసీనతను తెలియ చేస్తోంది. ఏపీలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లానులు ఉన్నాయని దళితులకు తెలియదు. అవి నిరంతరం దారి మళ్లుతున్న విషయం కూడా వారికి తెలియదు. విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో వారిపట్ల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ మధ్య కాలంలో అమలాపురంలో గోవు చర్మం ఒలిచేరని వారిపై దాడి చేసిన ఘటనలో ముఖ్యమంత్రి పెదవి విప్పనేలేదు.

దళితుల సబ్ ప్లాన్ గురించి విస్తృతంగా వివరించి వారిలో చైతన్యం తేవాలని ప్రణాళికా సంఘం పేర్కొంది. అయినా దీన్ని గురించి పట్టించుకోవడంలేదు. దళిత కుటుంబాలకు ఎకరా పొలం పంచాలని సబ్ ప్లాన్‌లో ఉంది. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వం ఉన్న భూమినే ఊడలాక్కుంటున్నారు. నిజానికి నాణ్యమైన భూములన్నీ దేవాదాయ, ధర్మాదాయ శాఖలో ఉన్నాయి. వీటిని గ్రామీణ రైతుకూలీలకు పంచాలి. గ్రామీణ వ్యవస్థలో కుల వ్యవస్థ అత్యంత బలంగా ఉండటంతో ఈ చట్టం అమలుకు నోచుకోవడంలేదు. ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చినప్పుడే ప్రభుత్వం జరిపే దళితవాడల బాట లక్ష్యం నెరవేరుతుంది. ప్రణాళికా నిధుల నుంచి నేరుగా జనాభా దామాషా ప్రకారం 162.2 శాతం నిధులను సాంఘిక సంక్షేమ శాఖకు కేటాయించి పర్యవేక్షణ బాధ్యతలను వారికే అప్పగించేలా ప్రత్యేక చట్టాన్ని చేయగలిగినప్పుడే దళిత వాడల బాటకు నిజమైన అర్థం చేకూరుతుంది.

## ఇకపై హజ్ యాత్రకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

ఎండి. లియాఖత్ అలీ



**ముంబై :** వచ్చే ఏడాది ఆన్ లైన్‌లో సింగిల్ పేజ్ అప్లికేషన్ భర్తీ చేయాల్సి వుంటోంది ఇ- పేమెంట్ సిస్టమ్ ప్రవేశపెట్టనున్నారు. దరఖాస్తు నుంచి హజ్ యాత్రికుడు తన హజ్ యాత్ర ముగించుకుని వచ్చే వరకు పక్కా ప్రణాళిక తయారు చేస్తున్నట్లు ఎపి హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎండి. లియాఖత్ అలీ తెలిపారు. ఈ ఏడాది 2016 ఏర్పాట్ల పై కేంద్ర మంత్రి ముక్తార్ అబ్బాస్ నక్వి సంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులకు ప్రశంసించారు. . హజ్ -2017 ఏర్పాట్లపై సెంట్రల్ హజ్ కమిటీ సోమవారంనాడు ముంబాయిలో సమీక్ష నిర్వహించింది. అన్ని రాష్ట్రాల నుంచి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌లు, చైర్మన్‌లు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యంగా ఈ ఏడాది నుంచి హాజీలకు మెడికల్ స్క్రీనింగ్ సర్టిఫికెట్ జారీ చేసే విషయంలో జాగ్రత్తగా వ్యవహరించనున్నరు. ఎందుకంటే తప్పుడు ఫిట్‌నెస్ పెట్టి హజ్ యాత్రలో యాత్రికులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. 70 ఏళ్ళు పైబడిన హజ్ యాత్రికుల తో పాటు వెళ్ళే వారు వారి మంచి చెడులు చూసుకునే శక్తిసామర్థ్యం కలిగి వుండాతనే నిబంధనను అమలు చేయనున్నారు. ప్రతి హజ్ యాత్రికుడికి ప్రత్యేక శిక్షణ తప్పనిసరి. మక్కాలో గ్రీన్ క్యాటగిరిలో వెళ్ళే వారు వండుకునే అవకాశం లేదు. మక్కా నుంచి మదీనా వెళ్ళడానికి కండిషన్ లో వుండే బస్ ల ఏర్పాటుకు చర్యలు తీపుకుంటున్నారు. ఈసమావేశంలో ఏపీ హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎండి. లియాఖత్ అలీ విజయవాడ ఎంబార్‌కేషన్ పాయింట్ పెట్టాలని, విజయవాడ అయితే గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచే ఎపి హజ్ యాత్రికులు వెళ్ళడానికి అవకాశం వుంటుందని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎండి. లియాఖత్ అలీ ఆ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.

## ప్రతి విద్యార్థికి బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాహన ఉండాలి

నాబార్డు, డీసీసీబీ అధికారులు

**తాళం హనుమంతరావు,ఉండి(రా.వా) :** ప్రతి విద్యార్థి బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని, అలాగే అకౌంట్ నిర్వహణ, బ్యాంకు కార్యకలాపాలపైనా, పొదుపుచేయడంపైనా అసక్తి, అవగాహన అవసరమని నాబార్డు డివిఎస్ రామప్రభు అన్నారు. ఉండి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డిసిసిబి), నాబార్డు వారి సౌజన్యంతో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్థిక అక్షరాస్యత అంశంపై ఆంధ్రా బ్యాంకు ఏడిఎం ఎం సుబ్రమణ్యేశ్వరరావు, ఉండి బ్రాంచ్ మేనేజర్ టి హనుమంతరావులు విద్యార్థులను ప్రశ్నించి సరైన సమాధానాలను రప్పించారు. కార్యక్రమం విశిష్టతలను విపులీకరించారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం ముదునూరి శివరామరాజు, కార్యక్రమ కౌన్సిలర్ వర్మ, డిసిసిడి అధికారులు ఎం బాలకృష్ణ, ఉపాధ్యాయులు సాయిరామ్, గోపాలరాజు, రామకృష్ణారావు తదితరులతో బాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సాహసం అనేది లేకుండా...
మనిషి ఇంక ఏ ఇతర
సద్గుణాలనీ అచరణలోకి
తెచ్చుకోలేడు

- ఇందిరా గాంధీ



కృష్ణానది చెంతనే మందడం...

# అయినా తప్పదు గొంతెండడం

**వాపోయిన సర్పంచ్ ముప్పవరపు పద్మావతి**

**రాజధాని ప్రతినిధి - తుళ్ళూరు :** రాజధాని ప్రాంతం, మండల పరిధిలోని మందడం గ్రామం సమస్యలతో కునారిల్లుతోంది. కృష్ణానదికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికి గొంతు తడవటం లేదని, మంచినీటి సమస్యతో సతమవుతున్నామని గ్రామ సర్పంచ్ ముప్పవరపు పద్మావతి వాపోయారు. గురువారం పంచాయితీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గ్రామ సమస్యలను ఆమె ఏకరువు పెట్టారు. తాత్కాలిక సచివాలయం మందడం ప్రక్కనే ఉన్న వెలగపూడిలో ఏర్పాటు కావడంతో గ్రామానికి రాష్ట్రంలోని అనేక ప్రాంతాల నుంచి వివిధ వర్గాల ప్రజలు వచ్చారని ఆమె చెప్పారు. రాజధానికి ముందు గ్రామ జనాభా 5-6 వేల మంది ఉండగా ప్రస్తుతం15-20 వేల మంది నివసిస్తున్నారని చెప్పారు. దీంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని, వాటి పరిష్కారానికి కావలసిన నిధులు మాత్రం ప్రభుత్వం సమకూర్చడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా నిధులు లేకపోవడంతో గ్రామంలో ప్రధానంగా మంచినీటి సమస్య, పారిశుధ్యం, డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయలేకపోతున్నామని వివరించారు. సీఆర్‌డీఏకు నిధులు కేటాయింపుపై రెండు సార్లు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, అయినప్పటికి నిధులు కేటాయించలేదన్నారు. ఇటీవల మందడం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా రూ.86 కోట్లతో తీర్చిదిద్దుతామని ఆర్భాటంగా ప్రకటించారని, కానీ ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విదల్చలేదని ఆవేదన వ్యక్తం చేసారు. రాజధాని నిర్మాణం నేపథ్యంలో గ్రామంలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిందని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తాత్కాలిక సచివాలయంకు అతి సమీపంలో ఉన్న మందడం గ్రామాన్ని అన్నివిధాల ఆదుకోవాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఎం.కె.ఆర్. పౌండేషన్ అధినేత ముప్పవరపు కృష్ణారావు, పంచాయితీ వార్డు సభ్యులు మాదల శేషగిరి పాల్గొన్నారు.



మందడం పంచాయితీ కార్యాలయంలో మాట్లాడుతున్న సర్పంచ్ ముప్పవరపు పద్మావతి.

# నామాలు- రూపాంతరములు

నాడు ధాన్యకటకం...నేడు అమరావతి...నాలుగున్నర శతాబ్దాలపాటు తెలుగు సీమను ఏలిన శాతవాహనుల రాజ్యానికి రాజధాని ధాన్యకటకం. నేడు రాజధాని కానున్న ఈ ప్రాంతంలో కీలకపాత్రగా నిలిచిన నగరి అమరావతీ పురి... క్రీస్తు పూర్వం 221 నుంచి క్రీ.శకం 218 వరకు 439 ఏళ్లు ఆంధ్రరాజులైన శాతవాహనులు ఈ ప్రాంతాన్ని పాలించారు. వీరి పాలన తెలంగాణలో ప్రారంభమై క్రమంగా పశ్చిమానికి, ఉత్తర దక్షిణాలకూ విస్తరించిందని తెలుస్తోంది. శాతవాహనుల రాకతోనే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినట్టు చారిత్రక ఆధారాలున్నాయి. వీరి పాలనలోనే క్రీ.శ ఒకటో శతాబ్దం నుంచి పారిశ్రామికంగానూ, వాణిజ్య పరంగానూ ధాన్యకటకం (అమరావతి) ప్రాముఖ్యం వహించింది.

శాతావాహన రాజ్యంలో చలామణిలో ఉన్నవి సీసపు నాణేలు రూపంలో కాక వస్తురూపంలోనే చెల్లించేవారట. రెవెన్యూ ఉద్యోగులకయితే జీతాలను భూముల రూపంలో ఇచ్చేవారని 'మనుధర్మశాస్త్రం' ద్వారా తెలుస్తోంది.

సమాజంలో స్త్రీలకు గౌరవప్రదమైన స్థానం ఉండేది. వారికంటూ ప్రత్యేకమైన ఆస్తులుండేవి. గుహా విహారాలకు పెద్ద ఎత్తున దానాలిచ్చిన స్త్రీలు అధిక సంఖ్యలోనే ఉండేవారని, చైత్యాల నిర్మాణంలో కూడా స్త్రీల పాత్ర ఉండేదని శాసనాల ద్వారా తెలుస్తోంది.

శాతవాహనుల కాలంలోనే బర్మాలో తలైంగులు 'రామన్న దేశం' అనే రాజ్యాన్ని స్థాపించారు. దాని రాజధాని పంచవటి. అమరావతి, నాగార్జునకొండల నుంచే బర్మాలో బౌద్ధం ప్రచారమయింది.

**- అమరావతి నేడు-నాడు-రేపు అనే పుస్తకం నుంచి**
**దాసరి ఆళ్వారస్వామి**

## కశ్యప్ పథకానికి దరఖాస్తు చేసుకోండి

**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** గాయత్రి ప్రాంతీయ బ్రాహ్మణ సేవా సమాఖ్య సమావేశం అధ్యక్షుడు కేఎల్ఎన్ ధనకుమార్ అధ్యక్షతన జంగారెడ్డిగూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య నాయకులు మాట్లాడుతూ బ్రాహ్మణ కార్పోరేషన్ ద్వారా అందిస్తున్న కశ్యపఫుడ్ అండ్ షెల్టర్ పథకంలో నమోదు చేసుకునేందుకు నవంబర్ 30వ తేదీ ఆఖరు తేదీ అని పేర్కొన్నారు. బ్రాహ్మణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా నవంబర్ 13న బ్రాహ్మణ కార్తీక వనసమారాధన నడిపల్లి అంజనరావు తోటలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు ధనకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరి ఆంజనేయశర్మ, తటవర్తి సుబ్రహ్మణ్యం, తుట్టగుంట మధు పాల్గన్నారు.

## జంగారెడ్డిగూడెంలో స్వచ్ఛ భారత్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** జంగారెడ్డిగూడెం నగర పంచాయతీలో అమలు చేస్తున్న స్వచ్ఛభారత్‌పై స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ అధికారి సీహెచ్ సురేష్ ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు పట్టణంలో పలు ప్రాంతాలను పరిశీలించి ఆయా ప్రాంతాల్లో పలువురి ప్రజల అభిప్రాయాలు సేకరించారు. పాఠశాలలు, మండల పరిషత్ పాఠశాలలు, హైస్కూళ్లు, కమర్షియల్ ప్రాంతాలు భగత్‌సింగ్ సెంటర్, గంగానమ్మ సెంటర్లు, రెసిడెన్షియల్ ఏరియా వెంకటదేవీపురం, పర్రెడ్డిగూడెం రోడ్లలో గల స్లమ్ ఏరియాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు, కమ్యూనిటీ టాయిలెట్లను ఆయన పరిశీలించారు. పాఠశాలల విద్యార్థుల నుంచి పరిశుభ్రతపై వివరాలు సేకరించారు. ఆయన వెంట చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి, కమిషనర్ చోడగం వెంకటేశ్వరరావు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఉండి ఎమ్మెల్యే శివ ఆదర్శం



జాతిపిత గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ సిఎం చిన రాజప్ప. ఉండి ఎమ్మెల్యే శివ.

ఉపముఖ్యమంత్రి చినరాజప్ప

**తాళం హనుమంతరావు,ఉండి(రా.వా).** అభివృద్ధిపరంగా ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజుని ఆదర్శంగా తీసుకుంటానని ఉపముఖ్యమంత్రి, హోంశాఖమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. ఉండి డంపింగ్‌యార్డును పరిశీలించిన అనంతరం చినరాజప్ప మాట్లాడుతూ శివరామరాజు ఏ అభివృద్ధికార్యక్రమం చేపట్టినా వినూత్నంగా, ఆలోచనాత్మకంగా ఉంటాయన్నారు. రోడ్లుకు ఇరువైపుల మొక్కలు నాటడంతోపాటు టీగార్డులు నిర్మించిన తీరు చాలా అందంగా, ఆదర్శంగా ఉందన్నారు.. పెద్దాపురంలో డంపింగ్ యార్డును నేను నిర్మించాను కాని ఇంత సుందరంగా చేయలేకపోయానన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో, మరుగుదొడ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే ప్రదమస్థానం సాధించారని. అది త్వరలోనే ముఖ్యమంత్రి ప్రకటించబోతున్నారని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్ల రాష్ట్రంలో నేరాల సంఖ్య బాగా తగ్గిందని, చోరీ అయిన సొత్తు స్వాధీనం కూడా పెరిగిందన్నారు. గత ఏడాదిలో 1లక్ష కేసులు నమోదు కాగా ఈ ఏడాది 80వేల కు తగ్గిందన్నారు. గతంలో చోరీ సొత్తు 30-40శాతం కాగా, అది ఈఏడాది 50శాతానికి పెరిగిందన్నారు, గోదావరి, కృష్ణా పుష్కరాల్లో సీసీ కెమెరాల, డ్రోన్ల వినియోగం వల్ల మంచి ఫలితాలు లభించాయన్నారు. వాటి సంఖ్యను భవిష్యత్తులో బారీగా పెంచి నేరాలు, ఘోరాలను అదుపు చేస్తామని స్పష్టం చేసారు. జియోట్యాగింగ్, సెల్ ఫోన్ల వినియోగం వల్ల సరైన సమాచారాలను సకాలంలో రాబట్టగల్లుతున్నామన్నారు. రాష్ట్రంలో సిసి కెమేరాలు ఏర్పాటు చేసిన తరువాత క్రైమ్‌శాతం తగ్గిందని పూర్తిగాతగ్గేందుకు కృషి చేస్తున్నామన్నారు. పోలీస్‌వాహనాలును పూర్తిస్థాయిలో కొనుగోలు చేశామని, పోలీస్ స్టేషన్లకు సొంతభవనాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబును నిధులు కోరామన్నారు. ఆనంతరం ఉండి సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయం ముందున్న గాంధీ పార్కులో గాంధీజీ విగ్రాహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఉండి ఎమ్మెల్యే శివరామరాజు మాట్లాడుతూ పేదలకష్టాలను తెలుసుకొనే మంచి వ్యక్తిత్వంఉన్న మనిషి మంత్రి చినరాజప్పఅని కొనియాడారు. ఈకార్యక్రమం లో మండల టీ.డీ.పి. నాయకులు జుత్తిగశ్రీనివాస్, ఉండి ఏఎంసి చైర్మన్ కొత్తపల్లిగోపాళకృష్ణంరాజు, ఎంపిపి డలియాలక్ష్మి, జెడ్పిటీసి కరిమెరక వెంకటసత్యతులసి, ముదునూరి శివ హెూం మంత్రికి వివరించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు జుత్తిగ శ్రీనివాస్, ఉండి ఏఎంసి చైర్మన్ కొత్తపల్లి గోపాలకృష్ణరాజు, మోపిదేవి నాగ శ్రీనివాస్‌గెంపిపి డలియ లక్ష్మి, జడ్‌పిటిసి కరిమెరక సత్య తులసి, శ్రీనివాసరావు, ముదునూరి కృష్ణరాజు, మంతెన సాయిరాజు, కునుకు శ్రీనువాసరావు, కట్టాగంగాధరరావు, కాగితబుజ్జి, కరిమెరకనాగరాజు, గంధం బుజ్జి, మంతెన చంటిరాజు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వైబీ భాస్కరరావు ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గల మండలాల్లో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటిండెంట్ వై.శ్రీనివాసచౌదరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రోత్సాహకంతో జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో వయో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. జంగారెడ్డిగూడెం మండలంలో మైసన్నగూడెం, గుర్వాయగూడెం, బుట్టాయగూడెం మండలం మర్లగూడెం, బెడదనూరు, జైనవారిగూడెం, అంతర్వేదిగూడెం, జీలుగుమిల్లి మండలం పాములవారిగూడెం, స్వర్ణవారిగూడెం, పి.అంకంపాలెం, కొయ్యలగూడెం మండలం గవరవరం, సరిపల్లి, కుక్కునూరు మండలం కోయిదా, రుద్రమకోట, వేలేరుపాడు మండలాల్లోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు జంగారెడ్డిగూడెం సీఐ బి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ సూపరింటిండెంట్ ఆర్.నాగేంద్రరావు, సీఐ సీహెచ్. అజయ్‌కుమార్‌సింగ్, భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎక్సైజ్ సిబ్బంది, మానవత సంస్థ ప్రతినిధులు..

## రొమ్ముకేన్సర్ పై మహిళలకు అవగాహన అవసరం

**అమలాపురం:** మహిళలు ఆరోగ్యంపట్ల తగు జాగ్రత్తలు తీసుకుంటే రొమ్ము కేన్సర్, తదితర వ్యాధుల బారినపడకుండా వుండవచ్చునని అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అన్నారు. కాకినాడ సూర్యగ్లోబల్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం అమలాపురం ఎర్రవంతెన నుండి నల్లవంతెన వరకు ప్రపంచ రొమ్ము కాన్సర్ అవగాహన కార్యక్రమంపై శాంతిఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థినులతో ఏర్పాటుచేసిన పింక్ రిబ్బన్‌వాక్‌ను శాసనసభ్యు లు ప్రారంభించారు. గ్లోబల్ ఆసుపత్రి సిఇఓ డా. రాజేంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో అమలాపురం మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల గణేష్ మాట్లాడుతూ మహిళల్లో ప్రకృతి పరంగా రొమ్ము కాన్సర్ సోకే అవకాశం ఉంటుందని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, ఆరోగ్యం పట్ల తగు జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మెట్ల రమణబాబు, కౌన్సిలర్ దేవరపల్లి శాంతికుమార్, స్నేహిత స్వచ్ఛంద సస్థ డైరెక్టర్ కె స్వర్ణలత, బిఎస్ రాధమ్మ, కౌన్సిలర్ ఆశెట్టి ఆదిబాబు, మండల పార్టీ అధ్యక్షులు మల్లుల పోలయ్య, సాయిప్రసాద్, వర్మ, కె భగవాన్‌దాస్ తదితరులు ఉన్నారు.




# ఉండి ఏఎంసిని సందర్శించిన ఉన్నతాధికారుల బృందం

**రైతుల అవసరాలను వివరించిన ఎమ్మెల్యే శివ**

**తాళం హనుమంతరావు,ఉండి(రా.వా) :** ఉండి వ్యవసాయ మార్కెట్ యార్డును రాష్ట్ర కమీషనర్ ఆదేశాల మేరకు మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారుల బృందం ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజుతో కలిసి పరిశీలించి సమస్యలను ఆరా తీసారు. గత నాలుగు రోజుల క్రితం ఉండి ఎమ్మెల్యే శివ, ఉండి ఏఎంసి చైర్మన్ కొత్తపల్లి గోపాలకృష్ణరాజు రాష్ట్ర కమీషర్‌ను కలిసి యార్డులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను, అవసరాలపై సుదీర్ఘంగా ఆయనతో చర్చించడం జరిగింది. ఈచర్చల ఫలితంగా యార్డును ఉండి ఎమ్మెల్యే, చైర్మన్లతో కలిసి పరిశీలించి వారు ప్రస్తావించిన సమస్యలను తనకు నివేదించాలని కమీషనర్ ఆదేశించారు. ఈనేపధ్యంలో ఎమ్మెల్యే శివ, చైర్మన్ గోపాలరాజు, మార్కెటింగ్ శాఖ ఎస్‌ఈ ఎం శ్రీనివాస్, ఈఈ విశ్వనాధరెడ్డి, డీఈ వై శ్రీనివాస్, ఏఈ రాజా వెంకట రత్నంలు రైతుల విశ్రాంతి భవనం, ప్రధాన కార్యాలయం, సమావేశాల గదులు, యార్డులో ఉన్న 4గోదాములను నిశితంగా పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అలసత్వాల వల్ల లక్షలాది రూపాయలు ప్రభుత్వ, యార్డు సోమ్ములను వెచ్చించి నిర్మించిన భవనాలు, గోదాములు నిరుపయోగంగా మారాయని ఆరోపించారు. ఏడాదికి కోట్లాది రూపాయల ఆదాయాలను ఇచ్చే సెలక్షన్ గ్రేడు ఏఎంసి సమస్యలతో రైతులు సతమతమౌతుందని ఆందోళన వెలిబుచ్చారు. అమలులో ఉన్న నిబందనలకు లోబడి రైతులకు ఎన్నో వసతులను పాలకవర్గం కల్పిస్తుందని, కానీ పాలకవర్గం సమావేశాలను చెట్ల క్రింద నిర్వహించుకోవలసిన దుస్థితి దాపురించిందన్నారు. వెంటనే శాశ్వత ప్రాతిపదికపై మరమ్మతులను చేబట్టక పోతే ప్రారంభం కాకముందే భవనాలు కుప్పకూలే ప్రమాదం ఉందన్నారు. జాప్యం లేకుండా వాతావరణం సహరించిన వెంటనే మరమ్మతులు చేబట్టాలని అన్నారు. ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ యార్డు పరిధిలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఉండి సంత మార్కెట్‌లో శాశ్వత నిర్మాణాలు లేనందున వర్తకులు, వినియోగదారులు పడుతున్న అవస్థలను ఎమ్మెల్యే, సర్పంచ్ ముదునూరి విజయకృష్ణరాజులు అధికారులకు వివరించారు. ఈస్థలాన్ని పంచాయితీ మార్కెటింగ్ శాఖకు దఖలు పర్చినట్లయితే రైతుబజార్‌లో సౌకర్యాలు కల్పిస్థామని, మంచి సెంటర్‌లో విలువైన స్థలంలో వసతులు కల్పించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసారు. అమ్మగా మిగిలిన సరుకులను భద్రపర్చుకునేందుకు హాలును కూడా నిర్మిస్తామన్నారు. దీనిపై ప్రజాప్రతినిధులు బదులిస్తూ పంచాయితీకి ఈప్రతిపాదన ఎంత వరకు ఉపకరిస్తుందో అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. .ఈకార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ కట్టా గంగాధరరావు, జడ్‌పిటిసి కరిమెరక సత్య తులసి, మోపిదేవి శ్రీనివాస్, మంతెన సాయిరాజు, విక్టరు, తాళ్ళూరి విజయరత్నం, కరిమెరక శ్రీనివాసరావులు పాల్గొన్నారు.



ఉండిలో అధికారులతో మాట్లాడుతన్న ఉండి ఎమ్మెల్యే శివ

## టీడీపీ నేతలకు భద్రత పెంపు

**రాజధాని ప్రతినిధి, గుంటూరు:** ఏవోబీ ఎన్‌కౌంటర్ నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. దీంతో ఆ ప్రాంత ప్రజాప్రతినిధులకు, మంత్రులకు, ఎమ్మెల్యేలకు అదనపు భద్రతను కేటాయించింది. ఏపీ మంత్రులు ప్రత్తి పాటి పుల్లారావు, రావెల కిశోర్ బాబుకు భద్రతను పెంచారు. మంత్రుల ఇళ్ల దగ్గర కూడా అదనపు సెక్యూరిటీని ఏర్పాటు చేశారు. అదే విధంగా మావోయిస్టు సానుభూతిపరుల కదలికలపై అధికారులు నిఘాను పెంచారు. కాగా నల్లమలలో కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలిన నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం తగు చర్యలు తీసుకుంటోంది. ఎటువంటి ప్రతీకార చర్యలకు పాల్పడకుండా ఏవోబీలో ప్రత్యేక బలగాలను రంగంలో దింపుతున్నారు.

## లోకేష్‌కు జడ్ కేటగిరీ భద్రత కోసం తప్పుడు ప్రచారం : కళ్యాణరావు

**రాజధాని ప్రతినిధి, టంగుటూరు:** సీఎం చంద్రబాబు తన కుమారుడికి జడ్ కేటగిరీ రక్షణ కల్పించుకునేందుకు ఈ .మావోయిస్టుల పేరిట సీఎం చంద్రబాబు బుధవారం ఓ లేఖ సృష్టించారన్నారు. బూటకపు ఎన్‌కౌంటర్ మాదిరే ఓ బూటకపు ఉత్తరమని విరసం నేత జి.కళ్యాణరావు కొట్టిపారేశారు. విప్లవకారులు ప్రజా ఉద్యమాల్లోనే ఉంటూ ప్రాణత్యాగానికి సిద్ధపడతారే తప్ప, ఆత్మాహుతి దాడులకు పాల్పడరని, ఉత్తరం అంతా మోసమని కళ్యాణరావు అన్నారు. ఏవోబీలోని ఖనిజ సంపదను సంపన్నులైన కొద్దిమంది పెట్టుబడిదారులకు, బహుళ జాతి సంస్థలకు ధారాదత్తం చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం కుట్ర పన్నిందని, ఇందుకు అడ్డుగా ఉన్న మావోయిస్టులకు నరహంతక పోలీసులు కోవర్టు ఆపరేషన్‌తో మత్తుమందు ఇచ్చి దారుణంగా కాల్చిచంపారని ఆరోపించారు. ఆర్కే కుమారుడు మున్నా అంత్యక్రియల్లో పాల్గొన్న ఆయన.. ఇది వందశాతం బూటకపు ఎన్‌కౌంటర్ అన్నారు.

## రాయపూడిలో 4.50 ఎకరాలకు హైకోర్టు స్టే

**రాజధాని ప్రతినిధి, రాయపూడి :** రాయపూడిలోని నిమ్మకాయ సెంటరు, హోసన్నా మందిర్‌తో సహా నాలుగున్నర ఎకరాలకు స్టే లభించింది. మల్లెల దీప్తి ఎలియాస్ దీనమ్మకు చెందిన ఈ భూమికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి హైకోర్టు స్టే విధించింది. దీంతో ప్రభుత్వం ఏ కార్యక్రమాలకు ఈ భూమిని వాడుకునే అవకాశం లేదని, కేవలం సర్వేలకు మాత్రమే అనుమతి ఉన్నట్లు న్యాయవాది సుధాకర్ రెడ్డి తెలిపారు. ఇందుకు వ్యతిరేకంగా ఎవరైనా ప్రవర్తిస్తే చట్టబద్ధంగా శిక్షార్హులవుతారన్నారు. 25 సెంట్ల భూమి హోసనా మందిర్‌కు కేటాయించామని , దానిలో పాస్టర్ వెస్లీగారు ప్రార్థనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, మిగతా 4.25 ఎకరాలు పంటభూమని ఆయన తెలిపారు.

## క్రిస్టియన్ కార్పొరేషన్ రుణాల గడువు పెంచాలి

**రాజధాని ప్రతినిధి (విజయవాడ) :** ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల దరఖాస్తు గడువును (వెబ్ సైట్‌లో) పొడింగిచాలని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు వై.ప్రవీణ్ టీడీపీ కార్యాలయంలో లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన ప్రవీణ్ పార్టీ లోగో, ఎన్టీఆర్, చంద్రబాబు చిత్రాలతో ప్రత్యేకంగా రూపొందించిన దండను ఆయనకు వేసి సత్కరించారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారి వెబ్‌సైట్ ద్వారా ప్రవేశపెట్టిన ఈ రుణ పథకం పూర్తి స్థాయిలో క్రైస్తవులకు చేరలేదని, సరైన సమాచారం, అవగాహన లేక నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోలేకపోయారని వినతిపత్రంలో పేర్కొన్నారు. గడువు పొడిగిస్తే పేద క్రైస్తవులు సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందని విజ్ఞప్తి చేశారు. లోకేష్ స్పందిస్తూ గడువు పేంచేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్టు ప్రవీణ్ తెలిపారు. టీడీపీ క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి సీమెచ్ జాన్‌వెస్టీ, కార్యనిర్వాహక కార్యదర్శి డీ త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజారోగ్యానికి దోమలే శత్రువులు

**వినుకొండ :** దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు అని, నివాస గృహాల్లోను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ఆరోగ్యాన్ని పరిరక్షించి కోవాలని మున్సిపల్ కమీషనర్ రవీంద్ర అన్నారు. పురపాలక సంఘ పరిధిలోని ప్రభుత్వ బాలుర హై స్కూల్ విద్యార్థులతో కలిసి పట్టణంలో దోమలపై దండయాత్ర, పర్యావరణ పరిరక్షణ స్వచ్ఛభారత్ అంశాల పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. యంఈవో జఫ్రుల్లా శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్, కౌన్సిలర్లు సంద్రపాటి సైదా, షమీమ్, పెండేల శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు వినోదకుమారి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవాలో పోలీస్ డాగ్స్




**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** విజయవాడ ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ గ్రౌండ్‌లో ఈ ఎనిమిది డాగ్స్‌కు ఎనిమిది కెన్నియల్స్ (వసతి గృహాలు) ఉన్నాయి. ఒక వసతి గృహంలో మూడు గదులు ఉంటాయి. ప్లేయింగ్ రూం,స్లీపింగ్ రూం, నేచురల్ రూంలలో డాగ్స మకాం ఉంటుంది. ఒక్కో డాగ్‌కు వైద్యపరంగా నెలకు రూ.375, గ్రూమింగ్ చార్జీలు (బెల్ట్, షాంపు సబ్బులు) రూ.375, వాక్సినేషన్ (వ్యాధి నిరోధక టీకాలు) కోసం ఏడాదికి రూ.1,000 ఇన్సూరెన్స్‌కోసం ఒక్కో దానికి ఏడాదికి రూ.1,925 పోలీస్ బడ్జెట్ కేటాయిస్తారు. వీటిని పర్యవేక్షించే హ్యాండ్లర్స్‌కు ఏడాదికి రూ.1,000 చొప్పున వాక్సినేషన్ అలవెన్స్ ఇస్తారు. వెటర్నరీ డాక్టర్లు ప్రతి ఆరు నెలలకోసారి వీటిని పరీక్షిస్తారు. 11 ఏళ్లకు డాగ్ రిటైర్ అవుతుంది. దీని జీవితకాలం 12 లేదా 13 ఏళ్లు ఉంటుంది. ఒక్కో డాగ్‌కు ఒక్కరు చొప్పున ఎనిమిది మంది కానిస్టేబుల్స్ పనిచేస్తున్నారు. డాగ్స్ స్క్వాడ్ బృందం శ్రీను పర్యవేక్షణలో పనిచేస్తుంటుంది.

### కొత్త చూపుతో సరికొత్త ఆశ

# సత్యవతి కథలు

ఆమె





**స**త్యవతి కథలురాసేకన్నా జీవితాన్ని చిత్రీకరిస్తారు. ఆమె కథల్లో సమాజ సరిణామంగ కనిపిస్తుంది. స్త్రీని స్త్రీగా చూడకుండా కూతురుగా, భార్యగా, తల్లిగా మాత్రమే పరిమితం చేయడాన్ని ఆమె కథలు ప్రశ్నిస్తాయి. స్త్రీల అంతరంగాన్ని అక్షరీకరించని గొప్ప కథారచయిత్రి ఆమె. అధ్యాపకురాలిగా పాఠాలు చెప్పడమే కాదు...సమాజం సేర్పిన పాఠాలు,గుణపా ఠాలనుకథలుగా మార్చి పాఠకలోకాన్ని చైతన్యవంతం చేసిననజమైన అధ్యయనశీలి ఆమె. సమాజంలో ఉన్న ఆర్థిక,రాజకీయ,పరిణామాలను అవసరమైన మేర ఇముడ్చుకొంటారు. కొన్నిసార్లు అవేదనను, ఆందోళనను,మరికొన్ని సందర్భాల్లో ఆనందాన్ని, ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తుంటారు సత్యవతి. మనలో ఉన్న భిన్న వ్యక్తిత్వాల్ని నిలదీస్తాయి. పురుష ప్రపంచ ఆత్మవంచనపై అస్త్రాలవుతాయి. మానవీయ విలువలను ప్రభోదిస్తారు. ప్రేమను, నమ్మకాన్ని ప్రోదిచేస్తాయి.

గుంటూరుజిల్లా కొలకలూరులో 1940 జులై 2న పుట్టిన సత్యవతి తండ్రి సత్యనారాయణరావు, తల్లికనకదుర్గ. డిగ్రీ హైదరాబాదులో చేశారు. ఆంధ్రాయూనివర్శిటీనుండి ఎం.ఏ ఇంగ్లీషు చేశారు. సయ్యద్ అప్పలస్వామి కాలేజీలో ఆంగ్ల లెక్చరర్‌గా చేశారు. స్త్రీల సంబంధిత కథలే ఎక్కువగారాశారు సత్యవతి. 1997లో చాసో స్ఫూర్తి అవార్డు, కొడేపూడి శ్రీనివాసరావుఅవార్డు, రంగవల్లి లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు, 2002లో పొట్టి శ్రీరాములుతెలుగు యూనివర్సిటీ వారి ఉత్తమ కథా రచయిత్రి అవార్డు అందుకున్నారు. 2014లో బోయి భీమన్న అవార్డు, తురగా జానకిరాణి అవార్డులుతీసుకున్నారు. 1970లో స్త్రీ ఆలోచనా విధానానికి, ఇప్పటి స్త్రీల ఆలోచనా విధానానికి ఎంతో తేగాఉంది. చదువు, వివాహ వయస్సుపెంపు, ఆర్థిక వెసులుబాటూ ఉంటే అంతా ఉన్నటే అనుకున్న భ్రమ మెల్లిగా తొలగిపోతున్న కాలానకి ఆరంభం అది. ఎవరి ఆలోచనల్లో మార్పుకైనా వాళ్లు నివసిస్తున్న దేశకాలాల ప్రభావం, రాజకీయ,ఆర్థిక పరిస్థితులు సమాజంలో నెలకొన్న భావజాలం కారణమవుతాయి. స్త్రీల జీవితాలను శాసిస్తున్నది కేవలం ఆర్థిక స్థితిగతులే కావనీ పితృస్వామ్య భావజాలమేననే కలమది. కొంత అమాయకత్వం, భావుకతా నిలిచి ఉన్నకాలమది. చలం, కుటుంబరావు,రంగనాయకమ్మలను చదివి ఆలోచిస్తున్న కాలం కూడా...

స్త్రీలు వంటింటి కుందేళ్లని అలా ఉంచడానికి ప్రయత్నించే వాళ్లు వంటింటికీ, కుందేలుకీ సంబంధం ఏమిటో తెలియదని పురుషులేకాదు, స్త్రీలు కూడా పితృస్వామ్య భావజాలంలోంచి బయటపడకపోతే ఎప్పటికీ సమాజం మారదని చెప్పేవారు. ఆడ,మగ పిల్లల పెంపకాల్లో మార్పులు రానంతవరకు సమాజం మారదనేవారు. ఆత్మరక్షణమార్గాలు మహిళలకు నేర్పాలనేవారు. పీడితపక్షపాతం, ఆందరూ బాగుండాలనే కాంక్ష, లోతైన అవగాహన వున్న పాత,కొత్త రచయిత్రులంతా నా కిష్టులే అంటారు. పిల్లల కష్టసుఖాలు, సమస్యలు, ఆనందాలు, వాళ్లు చేసే చిలిపి పనులు, మంచి పనులు, అభిప్రాయాలు, అన్నీ అరమరిక లేకుండా తల్లిదండ్రులతో పంచుకునే చనువు ఉన్న పిల్లలు బావుంటారు అంటారు సత్యవతి.

ఇల్లలకగానే, మంత్రనగరి, మెలకువ అనే కథా సంపుటాలు వెలువడ్డాయి. రాగం భూపాలం పేరుతో వ్యాసాల సంపుటి వచ్చింది. 1970–80 మధ్య కాలంలో 'గొడుగు' అనేనవల కూడా రాశారు. 1977లో దీపావళి కథల పోటీలో 'గ్లాసుపగిలింది' అనే కథకు మొదటి బహుమతి లభించింది. 1988ప్రాంతంలో 'సత్యవతికథలు' ప్రసారమయ్యాయి. 1994లో 'అరుణసంధ్య' అనే కథకు విషయానికొసే తనకీ, పక్కవాటాలో ఉన్న విద్యార్థికి సంబధ అంగటేట్టనా, మరిగే కఫీ నెత్తిమీద పోసినా, తినే అన్నం మొహానికి పులిమినా ఘటనలనుపాఠకుల దృష్టికి తీసుకువచ్చారు సత్యవతి. స్త్రీలు ఎలా ఉండాలో, ఎలా ఉండకూడదో 90ల దశకంలో ఖచ్చితంగా వినిపించడం ప్రారంభించారు. అనాలోఓచింతా, అవివేకంగా 'సూపర్‌మమ్‌సింద్రోమ్'కు బలైపోయిన అనురాధలు,

# పాలిప్రసాదుకు ఎమ్మెల్యే అభినందన

**ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు**

**తాళం హనుమంతరావు,ఉండి(రా.వా).** తెలుగుదేశం పార్టీలో కష్టపడి ఇష్టంతో పనిచేసిన వారందరినీ పదవులు వాటంతట ఆవే వెతుక్కొంటూ వస్తాయని, అలాంటి దానికి పాలిప్రసాదు ఉదాహరణ సరిపోతుందని ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయ సమన్వయ కార్యదర్శిగా సమర్థవంతంగా పనిచేసిన పాలిప్రసాదును హస్తకళల అభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్‌గా నియమితులయిన సందర్భంగా విజయవాడ స్టెల్లా కాలేజీ ఆడిటోరియంలో ప్రమాణ స్వీకారం చేసిన ఆయనను ఉండి ఎమ్మెల్యే శివ అభినందించారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పనిచేసిన వారందరినీ పార్టీ గుర్తుంచుకుంటుందన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అదే విధమైన కృషి రాష్ట్రంలోనూ, జిల్లాలోనూ, నియోజకవర్గంలోనూ జరుగుతుందని గుర్తు చేసారు. తెలుగుదేశం పార్టీ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తుందని అన్నారు.



హస్తకళల సంస్థ చైర్మన్ పాలిప్రసాదును అభినందిస్తున్న ఉండి ఎమ్మెల్యే శివ

# నవ్యాంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ప్రారంభం



**రాజధాని ప్రతినిధి,(గుంటూరు) :** హైదరాబాద్‌లో ఉన్న సినీ పరిశ్రమ నవ్యాంధ్ర రాజధాని అమరావతికి తరలిరావాలని నవ్యాంధ్ర ప్రదేశ్ ఫిలిమ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షురాలు, సినీనటి కవిత పేర్కొన్నారు. బ్రాడీపేటలోని ఓ హోటల్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ హైదరాబాద్‌లో సోకాల్డ్ నిర్మాతలు సీనియర్ నటి నటులకు అవకాశం కల్పించకుండా పక్క రాష్ట్రాల నుంచి నటీ నటులతో చిత్రాలు నిర్మిస్తున్నారని విమర్శించారు. వైజాగ్ ప్రాంతంలో స్టూడియోలు నిర్మిస్తామని స్థలాల కోసం వెతుకుతున్నారన్నారు. వారు సినీ పరిశ్రమను అడ్డం పెట్టుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నారని అటువంటి వారికి ప్రభుత్వం స్థలాలు ఇవ్వరాదని సూచించారు. సినీ పరిశ్రమ అమరావతిలో ఉంటే స్థానిక, సీనియర్ నటులకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అనేక అందమైన ప్రదేశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటే ఆర్థికంగా ఇబ్బందులు ఉండవన్నారు. నూతనంగా నవ్యాంధ్రప్రదేశ్ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ గుంటూరు పేరుతో సంస్థను ప్రారంభించినట్లు తెలిపారు. సమావేశంలో అధ్యక్షుడు ఎస్‌వీఎన్ రావు, కార్యదర్శి సాయిప్రసాద్, కోశాధికారి ఎస్‌వీ తిరుమలరావు, సభ్యులు విజయ భాస్కర్‌రెడ్డి, తోట కృష్ణ, కె.శ్రీనాథ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల ధర్నా

**నష్టాల ఊబిలోకి నెడుతున్న పాలకులు : రవీంద్రనాథ్**

**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ (ఎన్‌ఎఫ్‌టీఇ) ఆధ్వర్యంలో చుట్టుగుంట బీఎస్ఎన్ఎల్ భవన్‌లోని పీజీఎం కార్యాలయం ఆవరణలో ఉద్యోగులు పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. సెంట్రల్ హెడ్ క్వార్టర్స్ (సీహెచ్‌క్యూ-ఫెడరేషన్ కేంద్ర కార్యాలయం) పిలుపు మేరకు జరిగిన ఈ ధర్నాను ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఆర్ రవీంద్రనాథ్ ప్రారంభించి మాట్లాడుతూ, బీఎస్ఎన్ఎల్ సంస్థ ఏర్పడిన దగ్గర నుండి ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారని, వాటిని పరిష్కరించడంలో యాజమాన్యానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు.కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రతిఘటిస్తూ, సమస్యల పరిష్కారానికి ఉద్యోగులు సాగిస్తున్న ఆందోళనకు ఏఐటీయూసీగా సంపూర్ణ మద్దతు తెలియ జేస్తున్నామన్నారు.ఎన్‌ఎఫ్‌టీఈ – బిఎస్ఎన్ఎల్ ఏపీ సర్కిల్ కార్యదర్శి సీహెచ్ చంద్రశేఖరరావు మాట్లాడుతూ, యాజమాన్యం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు యూనియన్స్‌పై బురద జల్లుతూ సమస్యల్ని మరింత జఠిలం చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఏపీ ఎస్‌ఈడబ్ల్యుఏ సర్కిల్ కార్యదర్శి ఆర్ మహేశ్వరరావు, ఏపీ సర్కిల్ ప్యాట్రన్ మల్లిశెట్టి జనార్ధనరావు, ఏపీ వర్కింగ్ ఉమెన్ ఫోరం స్టేట్ కన్వీనర్ పీ సూర్యవతి, ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వీఎస్ఆర్ శర్మ, ఏ నాగేంద్రబాబు తదితరులు ప్రసంగించారు. తొలుత డా॥ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి రమణమూర్తి పూలమాల వేసి నివాళులర్పించారు.

## నిమ్మతోటల తొలగింపు



**రాజధాని ప్రతినిధి ,( తుళ్ళూరు) :** లాండు పూలింగ్‌కు ఇచ్చిన జరీబు భూముల్లోని నిమ్మతోటలను పొక్లెయిన్‌తో పీకేస్తున్నారు. ఈ తోటలకు కౌలుతో పాలు ఎకరాకు రూ.లక్ష పరిహాన్ని సీఆర్‌డీఏ అందజేసింది. రైతుల విన్నపం మేరకు పంట చేతికొచ్చేందతవరకు మొక్కలను ఉంచారు. పక్కనే సీడ్ క్యాపిటల్ నిర్మాణానికి సన్నాహకాలు జరుగుతుండడంతో నాలుగు రోజుల నుంచి నిమ్మ చెట్లు తొలగింపు కార్యక్రమం పూర్తవుతుందని అధికారులు చెపుతున్నారు. దీంతో రాయపూడి మార్కెట్‌లోకి నిమ్మ టిక్కీలు చాలా తక్కువగా వస్తున్నట్లు వ్యాపారులు చెపుతున్నారు.

# మన కోసం

### జనరల్ స్టోర్స్

| | | | |
|---|---|---|---|
| శ్రీ విజయలక్ష్మీ | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| ఎపి.ఎస్.ఆర్. | తుళ్ళూరు | పురపాటి శ్రీనివాసరావు | 94411 28030 |
| ఖాజా ఖాదార్ | రాయపూడి | షేక్ జానీ | 9948450761 |
| తేజశ్వి | మందడం | నన్నపనేని నరేష్ | 9063631234 |
| దాదా | రాయపూడి | కౌసర్ | 99890 35143 |

### రియల్ ఎస్టేట్

| | | | |
|---|---|---|---|
| శ్రీ సాయిరామ్ | తుళ్ళూరు | పి. పోతురాజు | 9985853188 |
| వంశీకృష్ణ | పెదపరిమి | ఎ.రాము | 9848551688 |
| క్యాపిటల్ | తుళ్ళూరు | వి.వీరాంజనేయులు | 9346229631 |
| నాగార్జున | రాయపూడి | చెరుకూరి బాబి | 7287098458 |
| రియల్‌టర్స్ | రాయపూడి | ఎండి ఆదామ్ | 9441754056 |

### సెలూన్ షాప్

| | | |
|---|---|---|
| వెస్ట్రన్‌లుక్ | పెనుమాక గోపి | 9908183377 |

### రెస్టారెంట్స్

| | | | |
|---|---|---|---|
| గోదావరి రుచులు | తుళ్ళూరు | యన్.రామరాజు | 9703908055 |
| బిర్యానిస్ | విజయవాడ | ------- | 7032202222 |
| శ్రీ విజయ గణపతి బ్రాహ్మణ | విజయవాడ | కె.లక్ష్మి,గణపతి | 9948462515 |
| అతిధి | వెలగపూడి | సందీప్ | 9441 228460 |
| చినస్వామి రాజధాని | సచివాలయం ప్రాంతం | | 9963441052 |
| శ్రీ దుర్గావిలాస్ | మల్కాపురం | కె.వి.రాజు | 94908 50243 |
| అయ్యప్పభోజనం | వెలగపూడి | | 99084 57372 |

### జ్యూయలర్స్

| | | | |
|---|---|---|---|
| లలిత | తుళ్ళూరు | నాలమాలు మధు | 7905505854 |
| రాజా | తుళ్ళూరు | ప్రభురాజా | 9581500500 |

### షాప్స్

| | | | |
|---|---|---|---|
| రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| రాయల్ ఫర్నిషింగ్స్ | తుళ్ళూరు | కె. సుబ్బారావ | 9492485385 |
| బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| సి .ఓ వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | వెంకట పున్నారావు | 08645-244484 |
| చైతన్య గోదావరి | | | |
| గ్రామీణ బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| శైవక్షేత్రము | తాళ్ళాయపాలెం | శివస్వామిజీ | 08863297856 |
| ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాల . ఖాజ | 9441275466 |
| అంజుమన్ టెంట్ హౌస్ | రాయపూడి | పఠాన్ బాషా ఖాన్ | 9502085516 |
| లాస్య డిజిటల్ స్టూడియో | రాయపూడి | రవికుమార్ | 9491647400 |
| స్టైల్ ఫర్ మెన్ | తుళ్ళూరు | ఎస్.ఎమ్.జాని | 94403 07123 |

### ట్రేడర్స్

| | | | |
|---|---|---|---|
| సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 9908073516 |

### ఎలక్ట్రికల్ వర్క్

| | | | |
|---|---|---|---|
| ఫయాజ్ | రాయపూడి | షేక్. కలాం | 9440521023 |
| న్యూస్టార్ | రాయపూడి | షేక్. ఖాజా | 9553741230 |
| స్టార్ | విజయవాడ | ఎస్.కె.షరీఫ్ | 97038 14862 |
| గ్రీన్ అండ్ కూల్ | తుళ్ళూరు | ఎస్. జాని | 96031 06678 |

## టేక్ హోమ్ రేషన్ కార్యక్రమం

**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** జంగారెడ్డిగూడెం పట్టణంలో కోడ్ నెంబరు 55, 59, 133 అంగన్‌వాడీ కేంద్రాల్లో టేక్ హెూమ్ రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కన్వీనర్ గంగిరెడ్ల మేఘలాదేవి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ కిశోర బాలికలకు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని వినియోగించుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ కొయ్యలగూడెం ప్రాజెక్టు అధికారిని వి.అమరావతి, కౌన్సిలర్లు చాబత్తుల మరియ, బండారు లక్ష్మణరావు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారుల సంఘం కమిటి ఎన్నిక

**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాలలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణాధికారులతో ఐకమత్యంగా ఉండి ఆలయాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర కార్యనిర్వహణాధికారుల సంఘం అధ్యక్షులు పెన్మెత్స విశ్వనాథరాజు తెలిపారు. రాష్ట్ర నూతన అధ్యక్షునిగా జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయగూడెంలోని శ్రీమద్ది ఆంజనేయస్వామి దేవాలయ గ్రేడ్-1 కార్యనిర్వహణాధికారి (ఈవో) పెన్మెత్స విశ్వనాథరాజు (శివ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం తిరుపతిలో జరిగిన దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారుల సంఘం రాష్ట్ర ఎన్నికల్లో విశ్వనాథరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు అధ్యక్షునిగా ఉన్న నల్లం సూర్యచక్రధరరావు రాజీనామా చేయడంతో ఈ పదవి ఖాళీ అయింది. దీంతో కార్యనిర్వహణాధికారుల సంఘం సమావేశమై రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆయా జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు రాష్ట్ర అధ్యక్షుడిని ఎన్నుకున్నట్లు రాష్ట్ర కార్యదర్శి నరశింహబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం.సత్యనారాయణరాజు, దువ్వ ఈవో షణ్ముఖం, బీడీపీ రామారావు, తారకేశ్వరరావు, శ్రీనివాస్‌రెడ్డి, రాధాకృష్ణ, వేమూరు గోపి, రామచంద్రరావు, ఎ.మోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆధ్వర్యంలో క్షేత్రదర్శిని

**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఆర్టీసీ ఆధ్వర్యంలో క్షేత్రదర్శిని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం ఓ ప్రకటనలో తెలిపారు. భక్తులు పంచారామాలు దర్శించుకునేందుకు వీలుగా క్షేత్రదర్శిని కార్యక్రమం ద్వారా బస్సు సర్వీసులు నడపనున్నామని ఆన్నారు. వివరాలకు 7382907491, 7382905856 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## 3 కోట్ల 80వేల మందికి నిత్యావసర సరుకులు పంపిణీ

**పౌరసరఫరాల శాఖా మంత్రి పరిటాల సునీత వెల్లడి.**

**అమలాపురం :** రాష్ట్రంలో నిరుపేదలకు అత్యంత దగ్గర వుండి సేవలు అందించే శాఖ పౌరసరఫరాల శాఖ అని, పౌరసరఫరాల శాఖ ద్వారా రాష్ట్రంలో 3 కోట్ల 80వేల మందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాలశాఖామంత్రి పరిటాల సునీత అన్నారు. అమలాపురంలోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు చెందిన స్త్రీ శక్తి భవనం వద్ద అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి అమలాపురం నియోజకవర్గ పరిధిలో మహిళా పొదుపు సంఘాలలోని 429 మంది సభ్యులకు 2016-17 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.2 కోట్ల 36 లక్షల 50వేల విలువైన యూనిట్లను ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్పతో కలిసి మంత్రి సునీత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ పాస్ ద్వారా ఇచ్చే రేషన్‌లో తూకం సరిగా లేకపోతే డీలర్‌ను ప్రశ్నించాలని సూచించారు. అలాగే రేషన్ డీలర్లకు కమీషన్ పెంచాలని అడిగారని వారి కమీషన్ 0.70పైసలు పెంచామన్నారు. డీలర్లు సక్రమంగా రేషన్ ఇవ్వాలని, తప్పుచేస్తే రాష్ట్రంలోని 29 వేల మంది డీలర్లకు చెడ్డపేరు వస్తుందన్నారు.అనంతరం ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ దేశంలోనే అత్యధికంగా నిరుపేదలకు పౌరసరఫరాల శాఖ ద్వారా ఆంధ్రప్రదేశ్ రేషన్ అందిస్తోందన్నారు.

# 10న అనంతలో పవన్ సభ



**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** సినీనటుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రత్యేక హోదా సాధన కోసం నవంబరు 10న అనంతపురంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ప్రతి జిల్లాలో ప్రత్యేక హోదా సాధన పోరాట సభను నిర్వహించాలని ఆయన నిర్ణయించిన నేపథ్యంలో ఈ సభ జరగనుంది. తొలుతచిత్తూరు జిల్లా తిరుపతిలో, అనంతరం తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో భారీ బహిరంగసభలు నిర్వహించారు. మూడో సభను కరవుతో సతమతమవుతున్న అనంతరం జిల్లాకు ప్రత్యేకహోదాతో ఎంతోమేలు జరుగుతుందని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడుతున్నారు. ప్రత్యేక హోదా వల్ల వచ్చేనిధులతో కరవు కాటకాలను ఎదుర్కోవచ్చని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో అనంపురంలో ఈ భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తొలుత ఈ సభను ఈ నెల మొదటివారంలో జరపాలని భావించినప్పటికీ భారత్, పాకిస్తాన్ సరిహద్దుల ఉద్రిక్తతల నేపథ్యంలో దీనిని విరమించుకున్నారు. ప్రత్యేక హోదాతో పాటు సామాజిక సమస్యలపై కూడా జనసేన పోరాటం కొనసాగిస్తుందని పవన్ కళ్యాణ్ ప్రకటనలో స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే పశ్చిమగోదావరి జిల్లా తుందుర్రు గ్రామస్థుల అభిష్టానికి వ్యతిరేకంగా నిర్మాణం చేపట్టిన గోదావరి ఆక్వాపార్కుపై గళం విప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతపురంలో నిర్వహించతలపెట్టిన సభకు అయితే సబంధించిన అనుమతులు, ఏర్పాట్లలో జనసేన నేతలు నిమగ్నమై ఉన్నారు. అయితే సభ వేదికను, సమయాన్ని త్వరలోనే ప్రకటిస్తామని జనసేనాన్ని తెలిపారు.

## లెజండ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తెనాలి గణిత మేధావి



**రాజధాని ప్రతినిధి-తెనాలి :** పట్టణంలోని నాజరుపేటకు చెందిన ప్రముఖ గణిత పరిశోధకుడు కొండూరు శ్రీనివాసరాఘవ పేరు లెజండ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదైంది. హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంలో సంఘమిత్ర సంస్థలయంలో సంఘమిత్ర సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అభినందనసభలో ఈ ధ్రువపత్రాన్ని రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ పి.విజయబాబు చేతులుమీదుగా నిర్వాహకులు శ్రీనివాస రాఘవకు అందజేసి సత్కరించారు. వేద గణితం, శ్రీనివాసరామానుజన్‌కు సంబంధించిన సూత్రాలను పరిశీలించి, అభివృద్ధి చేయటం, 'పై'విలువకు 500 సూత్రాలు కనుగొని, 70 పైగా జాతీయ, అంతర్జాతీయ గణిత సమావేశాల్లో ప్రసంగించి, పత్రాలు సమర్పించిన రాఘవ మేధస్సుకు వచ్చి, ఈ పుస్తకంలో నమోదుచేసినట్టు తెలియజేశారు. తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ పాతూరి సుధాకరరెడ్డి, సంఘమిత్రకల్చరల్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ సానుగంటి వెంకటేష్, తెలంగాణ స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్స్ డైరెక్టర్ డి.మనోహర్, డాక్టర్ తుర్లపాటి పట్టాభిపాల్గొని రాఘన సేవలను కొనియాడారు.

### రష్యన్ కంపెనీతో
# రాయల్ మెరైన్ ఒప్పందం



- సంవత్సరానికి రూ.350కోట్ల టర్నోవర్
- నవ్యాంధ్రలో అద్భుతమన్న వేగేశన నరేంద్రవర్మ

**డెల్లా ప్రతినిధి, కెవిఎన్ :** రొయ్యల ఎగుమతికి రష్యాదేశంతో రాయల్ మెరైన్ ఇంపాక్స్ ప్రయివేట్ లిమిటెడ్ ఒప్పందం కుదిరినట్లు రాయల్ మెరైన్ ఎండి వేగేశన నరేంద్రవర్మ చెప్పారు. రాయల్ మెరైన్ ఇంపాక్స్ ప్రయివేట్ లిమిటెడ్‌లో రష్యన్ బృందంతో కలిసి మాట్లాడారు. గుంటూరుకు చెందిన శివ వైష్ణవి సంస్థ రష్యాకంపెనీతో కొనసాగుతుందని అదే సంస్థనేడు రాయల్ మెరైన్ ఒప్పందం కుదుర్చుకోవడం నవ్యాంధ్ర నూతన రాష్ట్రంలో ఇదొక గొప్ప విశేషమన్నారు. ఏడాదికి రూ.150 కోట్లు ఈ సంస్థతో వ్యాపారలావాదేవీలు జరగనున్నట్లు తెలిపారు. రాయల్ మెరైన్ సంవత్సరానికి రూ.180 కోట్లు టర్నవర్ జరుగుతుందని రష్యా ఒప్పందంతో రూ. 350 కోట్లపైనే టర్నవర్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రష్యా బృందంతో సమావేశం కానున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన తరువాత మరికొన్ని ఒప్పందాలు ఆంధ్రప్రదేశ్‌తో జరుగుతాయని ఆయన తెలిపారు. అనంతరం రష్యన్ దేశస్తులతో రాయల్ మెరైన్ ఉత్పత్తుల నాణ్యతను ఆయన దగ్గనుండి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిస్టర్ జిన్నాడి ఫ్రాంకిల్, ఆంటోని, లినోవా సెరిగయ్, జారీకోఫ్ మన్సిన్, ప్రోవెల్ గెన్నడి, శివవైష్ణవి ఎండిలు చెరుకూరి సాంబశివరావు, పిఆర్‌సి రాజు, రాయల్ మెరైన్ అదనపు యండిసిహెచ్ విజయ్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు

**కర్నూలులో ముస్లిం విశ్వవిద్యాలయం : పల్లె**

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర సమాచార, పైర సంబంధాలు, సమాచర సాంకేతిక, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి పల్లె రఘునాథరెడ్డి వెల్లడించారు. గుంటూరు నగరంలోని పట్టాభిపురంలో 4కోట్ల 11లక్షల వ్యయంతో నిర్మించిన ఉర్దూకమ్ షాదీఖానా అదనపు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తుల అన్యాక్రంతం కాకుండా కాపాడేందుకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ప్రభుత్వం కమిటీని నియమించి ందన్నారు. ఈ కమిటీలో జిల్లా ఎస్పీ, జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి, అనధికారులు సభ్యులుగా ఉండి ఎప్పటికప్పుడు వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు, అన్యాక్రాంతం కాకుండా సంరక్షిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 235 ముస్లిం మైనార్టీలకు శ్మశాన వాటికల అభివృద్ధికి 23కోట్లు 50 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే 388 మసీదుల మరమ్మత్తుల కోసం 65 లక్షలు కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు. కర్నూలులో ముస్లిం విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని అలాగే రాష్ట్రంలో విజయవాడ, కడపలలో హజ్ భవనాలను నిర్మిస్తున్నట్లు మంత్రి వివరించారు. గుంటూరు పశ్చిమ శాసనసభ్యుడు మోదుగుల వేణుగోపాలరెడ్డి అధ్యక్షతను జరిగిన ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంటు సభ్యుడు గల్లా జయదేవ్, తుర్పుశాసనసభ్యుడు ముస్తఫా, వినుకొండ శాసనసభ్యుడు జివిఎస్ ఆంజనేయులు, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు షేక్ జానీమూన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ అధ్యక్షులు హిదాయత్‌లు ప్రసంగించారు. ఈ సందర్భంగా దుల్హాన్ పథకం కింద 523 మంది ముస్లిం అడపిల్లలకు వివాహం కనీసం ఒక్కొక్కరికి రూ.50వేలు వంతున రూ.2కోట్ల 61 లక్షల విలు చెక్కులను అందజేశారు. మసీదులో పనిచేస్తున్న మౌజన్, ఇమామ్‌లకు 3వేలు, 5వేలు వంతున చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యుడు షరీఫ్, మైనార్టీ ఆర్థిక సంస్థ డైరెక్టర్ లాల్‌వజీర్, జిల్లామైనార్టీ సంక్షేమ అధికారి ఆషీరి, గుంటూరు ఆర్డీఓ శ్రీనివాసరావు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# ఆరోగ్యం

# పొద్దుపోయి తింటే రోగ నిరోధశక్తి ఎలా నశిస్తుంది?



డాక్టర్. మంతెన సత్యన్నారాయణ

మనం పగలంతా తిని రాత్రి 12 గంటల పాటు తినకుండా ఉంటే పగలు తిన్న ఆహారం ద్వారా కాలుష్యాన్ని రాత్రి పూట పూర్తిగా తొలగించుకొని క్లీనింగ్, రిపేరు అనే రెండు కార్యక్రమాలను శరీరం పూర్తి చేసుకొంటుంది. ఇలా ఏ రోజుకారుజూ పూర్తి చేస్తే శరీరాన్ని ఆరోగ్యం వరిస్తుంది. నాగరికత పేరుతో మనం పొట్టలో ఆహారాన్ని 20 గంటల పాటు ఉంచుతున్నాం. ఇన్ని గంటల పాటు తిన్న ఆహారం ద్వారా వచ్చిన మొత్తం కాలుష్యాన్ని శరీరం తనకు మిగిలిన 3,4 గంటలలో ఎలా శుభ్రం చేసుకోగలదు తయ్యారయ్యే కాలుష్యం ఎక్కువ, బయటకు పొయేది తక్కువ, మిగిలేది మోపెడు కాలుష్యం. రోజు రోజుకి ఇలా మిగిలిన వ్యర్థపదార్థాలు శరీరంలో పేరుకుపోయి రోగపదార్థాలుగా రూపాంతరం చెంది రకరాకల టాక్సిన్స్‌ను, సూక్ష్మక్రియలను, విష పదార్థాలను విడుదల చేస్తూ ఉంటాయి. చెత్త నుండి ఎప్పుడూ చెడు తప్ప మంచి పుట్టదు. చెడుకి త్వరగా అభివృద్ధి అయ్యే గుణముంది. ఇలా ప్రతి రోజు మనం చేసే తప్పులవల్ల శరీరంలోనే నూటికి 90 శాతం పైగా హానికలిగించే విపుడుతున్నాయి. బయట నుండి మనలోనికి వెళ్ళి హానికలిగించేవి 10 శాతం మించి ఉండవు మన శరీరం రిపేరు, క్లీనింగ్ చేయలేక వదిలిన చెత్త నుండి పుట్టిన సూక్ష్మజీవులు, టాక్సిన్స్ నుండి రక్షించుకోవడానికి శరీరం తనలో ఉన్న రోగనిరోధక వ్యవస్థ అంతా ఈ చెత్తనుండి రక్షించుకోవడానికి వాడేస్తూ ఉంటే, ఈ ప్రకృతి నుండి, గాలి నుండి నీటి నుండి, ఆహార పదార్థాలు మొ॥లగు వాటిలో ఉండే సూక్ష్మజీవుల నుండి రక్షించే శక్తి శరీరానికి మిగలదు. అప్పుడు అవి మన శరీరంపై దాడిచేసి రకరకాల రోగాలను పుట్టిస్తాయి. జంతువులు పచ్చటి నీళ్ళు తాగినా, కడుక్కోకుండా ఆహారాన్ని దుమ్ము, ధూళిలో తిన్నా, ఏ గాలిపడితే ఆ గాలి పీల్చినా వాటికి మనలాగా ఇన్‌ఫెక్షన్స్, రోగాలు రాకుండా కాపాడే శక్తి వాటిలో బోలెడు పొదుపుగా వున్నది కాబట్టి ఈ ప్రకృతిలో అవి చక్కగా రక్షణ పొందుతున్నాయి. మనిషికి పైకి మాత్రం అంతా శుభ్రమే, లోపల చూస్తే అంతా చెత్త, లోపల శుభ్రాన్ని బట్టే మనకు రక్షణ ఉంటుంది. మనిషి తినవలసినది శాఖాహారాన్ని అది కూడా వండకుండా, దానిని కూడా పగలు మాత్రమే తినడానికి శరీరం నిర్మితమై ఉంది. ఈ సత్యాన్ని మనం మరచి మాంసాహారాన్ని, శాఖాహారాన్ని వండి అందులో రకరకాల రుచులు కలిపి దానిని పగలు, రాత్రులు, భేదం లేకుండా తిని తిరుగుతూ ఉంటే మనకు రోగనిరోధకశక్తి ఎలా మిగులుతుంది? ఈ ప్రకృతిలో అన్ని జీవుల కంటే తక్కువ రోగ నిరోధక శక్తి ఎలా కలవాడు ఒక్క మానవుడే. కనీసం ఏది తిన్నప్పటికీ పగలే తింటే, ఆ దోషాన్ని శరీరంలో మిగలకుండా రాత్రి వేళల్లో శుభ్రం చేసుకుని మనల్ని రక్షిస్తుంది. పొద్దుపోయి హరించివేయడానికి సహకరిస్తున్నది. మన ఆరోగ్యాన్ని, మనలో రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలంటే ఏవన్నా మందులుంటాయా అని మనిషి ఆలోచిస్తున్నాడే గాని తనలోనే ఉన్న అద్భుతమైన శక్తిని గుర్తించి సంరక్షించుకోలేక పోతున్నాడు.

**పొట్టకు పనిలేకపోతే గుండె, ఊపిరితిత్తులు ఎలా విశ్రాంతి తీసుకుంటాయి?**

గుండె, ఊపిరితిత్తులు విశ్రాంతి తీసుకోవదము. అంటే, ఏకంగా పైకి వెళ్ళిపోవడమే అని అందరూ అనుకుంటారు. అలా అనుకుంటే పొరపాటే. శరీరంలో ఎప్పుడూ నిరంతరంగా పనిచేసే అవయవాలైన గుండె, ఊపిరితిత్తులు కూడా రాత్రి రోజూ కొన్ని గంటలపాటు విశ్రాంతి తీసుకునేట్లు తయారు చేయబడ్డాయి. కానీ మన ఆహార, విహారాదులు ఆ విశ్రాంతిని వాటికి దూరం చేస్తున్నాయి. గుండె, ఊపిరితిత్తులు సవ్యంగా పనిచేసే మానవుడు ఎంతో శక్తివంతంగా, ఎంతో ఎక్కువకాలం జీవించవచ్చు. వాటి ఆరోగ్యానికి, పెందలకడనే భోనానికి చాలా దగ్గర సంబంధం ఉంది. మనం ఆహారాన్ని తింటే దానిని అరిగించుకోవడానికి జీర్ణకోశానికి ఎక్కువ రక్తాన్ని, ప్రాణవయువు అందించడానికి గుండె, ఊపిరితిత్తులు ఎక్కువ పని చేయవలసి ఉంటుంది. మనం పగలు తినడంతో పాటు తిరుగుతూ ఉంటాము కాబట్టి కండరాలకు కూడా ఎక్కువ రక్తాన్ని ప్రాణవాయువును అందించడానికి ఆ రెండు అవయవాలు ఎక్కువ పని చేయవలసి ఉంటుంది. మనం పగలు తినడం, తిరగడం అనే రెండు పనులు చేసినంత సేపు గుండె నిమిషానికి 72 సార్లు, అంతకంటే ఎక్కువ కొట్టుకుంటె, ఊపిరితిత్తులు నిమిషానికి 18 సార్లు, అంతకుంటే ఎక్కువ కొట్టుకొని శరీర అవసరాలను తీరుస్తూ అసిసిపోతుంటాయి. లెక్క ప్రకారం మనం పగలే తినాలి, తిరగాలి. అలాగే మనం రాత్రికి విశ్రాంతిగా ఉంటే ఏమి జరుగుతుందో చూద్దాం. ఉదాహరణకు : మీరు సాయంకాలం "6" గంటలకు తేలిగ్గా భోజనం చేసారు. అది రాత్రి "9" గంటలకు అరిగిపోయింది. మీరు "10" గంటల కల్లా పడుకున్నారు. అంటే జీర్ణక్రియకు విశ్రాంతి, శరీరానికి విశ్రాంతి. కాబట్టి గుండె, ఊపిరితిత్తులు ఎక్కువ రక్తాన్ని, ప్రాణవాయువును, శరీరానికి అందించవలసిన పనిలేదు. అందుచేతనేనిద్రలో మీ గుండె, ఊపిరితిత్తులు కూడా రెస్టు తీసుకోవడం ప్రారంభిస్తాయి. పగలు నిమిషానికి 72 సార్లు కంటే ఎక్కువగా కొట్టుకునే గుండె, మీరు పెందలకడనే తినిపడుకోవడం వల్ల ప్రతి నిమిషానికి సుమారుగా 60 సార్లు మాత్రమే కొట్టుకొని ప్రతి ని॥కి 10 నుండి 12 సార్లు విశ్రాంతి తీసుకుంటుంది. ఒక ని॥కి 10 సార్లు అయితే ఎన్ని ని॥లు అలా ఎన్ని గంటల పాటు (నిద్ర లేచే వరకు) విశ్రాంతి లభిస్తున్నదో చూడండి. ఆ రెస్టులో గుండె కండరానికి ఎంత బలంపెరుగుతుందో ఆలోచించండి. అలాగే, ఊపిరితిత్తులు అయితే ని॥కి 18 సార్లు బదులుగా 12-14 సార్లే కొట్టుకుని 4 నుండి 6 సార్లుగా ప్రతి ని॥కి విశ్రాంతిని తీసుకుంటున్నాయి. ఇలా కాకుండా రాత్రి 10,11 గం॥లకు ఫుల్‌గా తినిపడుకుంటే అది అరిగే దాకా (సుమారు తెల్లవారేదాకా) గుండె, ఊపిరితిత్తులు, ధడా ధడా పనిచేయవలసిందే. అందుచేతనే 60,70 సం॥లు వచ్చే సరికే నావల్ల కాదు మొర్రో అని ఈ అవయవాలు మొండికేస్తున్నాయి. పొద్దుపోయి ఒదికా తినడం, అర్థరాత్రి వరకూ తిరగడం చేస్తూ గుండె, ఊపిరితిత్తుల పాలిట శాపంగా మనం తయారవుతున్నాము. మన శరీరంపై మనకే జాలిలేకపోతే మనకు ఆరోగ్యం ఎలా వస్తుంది.

# హై అలర్ట్

- రాజధానిలో నిఘా పెంపు
- ఏవోబీ ఎన్‌కౌంటర్‌తో అప్రమత్తమైన పోలీసులు
- స్ట్రైకింగ్‌కు అవకాశాలు ఉంటాయనే అనుమానాలు
- విజయవాడ, అమరావతిలో పటిష్ట భద్రత



**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** ఆంధ్రా ఒడిశా బోర్డర్ (ఏఓబీ)లో జరిగిన ఎన్‌కౌంటర్ నేపథ్యంలో నవ్యాంధ్ర రాజధాని ప్రాంతంలో హై అలర్ట్‌ను ప్రకటించారు. విజయవాడ, గుంటూరు, అమరావతి (తుళ్లూరు సబ్‌డివిజన్) ఏరియాలో నిఘాను పెంచారు. గతంలో ఈ ప్రాంతంలో మావో కదలికలు ఉండటం, రాజధాని అయిన తర్వాత ఇటీవల పలువురు మావోలు ఈ ప్రాంతంలో సంచరించారనే వార్తలు రావటంతో పోలీసు అప్రమత్తమయ్యారు.

**రాజధానిలో పటిష్ట నిఘా ....**

రాష్ట్ర పరిపాలనా అంతా ప్రస్తుతం రాజధాని ప్రాంతం నుంచే జరుగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యకలాపాలు, ఇతర మంత్రుల కార్యక్రమాలు, వీఐపీ, వీవీఐపీ మూమెంట్ అంతా ఇక్కడ నుంచే కొనసాగుతున్నాయి. దీంతో విజయవాడ, గుంటూరు రీజియన్‌లో భద్రత పరంగా పటిష్టచర్యలు తీసుకున్నారు. గతంలోనే విజయవాడ నగరం మొత్తాన్ని సీసీకెమెరాల నిఘాలోకి తీసుకొచ్చారు. అయితే రాజధాని ప్రాంతంపై మావోలు, మావో సానుభూతిపరులు పర్యటనలు చేసి, మొత్తం అంతా పరిశీలించారనే వార్తలొచ్చాయి. అంతేకాక రాజధాని అమరావతి రీజియన్‌లో మూడునెలల క్రితం మాజీ మహిళా మావోయిస్టును పోలీసులు పట్టుకున్నారు. ఆమెకు అనారోగ్యంగా ఉండటంతో... చికిత్స నిమిత్తం బంధువుల ఇంట్లో ఉంటూ చికిత్స తీసుకుంటున్నట్టు పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత కూడా అప్పుడప్పుడు రాజధాని ప్రాంతంలో మావోలు తిరిగినట్టు వార్తలు వెలువడ్డాయి.

**ప్రత్యేక తనిఖీలు**

ఈ నేపథ్యంలో విజయవాడ, అమరావతి రీజియన్‌లో పోలీసులు ప్రత్యేక తనిఖీలకు తెరలేపారు. కసిమీద ఉన్న మావోలు ఏ రూపంలో నైనా ఈ ప్రాంతంలో దాడులకు తెగబడతారనే అనుమానంతో పోలీస్ వ్యవస్థను అప్రమత్తం చేశారు. రైల్వే బస్‌స్టేషన్, ఇతర కీలకప్రాంతాల్లో పోలీస్‌నిఘాను పెంచారు. రాజధాని గ్రామాల్లోనూ ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినట్టు తెలిసింది. అంతేకాక అనుమానం ఉన్న వ్యక్తుల సంభాషణలు, మావో సానుభూతిపరులు, బ్యాంకు ఖాతాల లావాదేవీలపై కూడా నిఘా పెట్టినట్టు తెలిసింది. అలాగే మావోల ఫోటోలను, వారి గుర్తులను తెప్పించుకుని... వారి కదలికలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్టు సమాచారం. బయటకు తెలియకుండా నిగూఢంగా దీనికి సంబంధించి అనేక చర్యలను పోలీసులు అమలుపరుస్తున్నట్టు తెలిసింది. ఏదేమైనా అత్యంత ప్రశాంతతకు మారుపేరుగా నిలుస్తున్న ఈ నవ్య రాజధాని ప్రాంతంలో ఎటువంటి అరాచకశక్తులనైనా ఉక్కుపాదంతో అణచివేసేందుకు పోలీసులు మరింత వేగవంతంగా, సాంకేతికంగా ముందుడుగు వేస్తున్నారు.

### రిఫర్మేషన్‌డే -దిద్దుబాటు దినము,
# అక్టోబర్ 31 దాని ప్రాశస్త్యము



భగవంతుని స్మరించి, అనుసరింపచేసేదే మతం.. అది ఒకమార్గం.. ఒక విధానం.. క్రైస్తవ మతం ఆదిమ హెబ్రీమతం నుండి జన్మించినది. కాలక్రమములో మత విధి, విధానాలు ప్రశ్నించబడటం, సంస్కరింప బడటం అనేది మతాన్ని నవజీవనముతో నింపి, ఒక జీవనదిలా ప్రవహింప జేయడం. రిఫర్మేషన్‌డే కూడా దీనికి ఒక ఉదాహరణ

క్రీస్తు మరణం, పునరుద్ధానం తరువాత క్రైస్తవ మతం విశ్వవ్యాప్తమైంది. దానిని రోమన్ సామ్రాజ్యం అమోదించి, రోమన్ కేథలిక్ వ్యవస్థ ద్వారా'వాటికన్' అధికారిక పోప్ వ్యవస్థకు ఆవాసం కల్పించింది. పోప్ తప్పుడు విధానాలు, అస్థిర పరిపాలన, స్వప్రయోజక కార్యక్రమాలు, పాపపరిహార, ప్రక్షాళణా పత్రాలు వంటివి క్రైస్తవ మతాన్ని ఒక చీకటి తెర చాటుకు తీసుకు వెళ్లసాగాయి. అ సమయములో ప్రశ్నించటం అనేది ఒక పెనుసాహసంగామారింది. పోప్ ఆధిపత్యాన్ని ఎదుర్కొనలేక, పోరాడలేక మౌనంగా వుండలేక అనేకమంది క్రైస్తవులు అసహనంగా పడివున్నారు. నాయకత్వం వహించేవారు. యెవ్వరులేని సమయంలో 'నేనున్నాను' అని ధైర్యంతో పోప్ ఆధిపత్యాన్ని ప్రశ్నించి మార్టిన్ లూథర్ (క్రీ.శ. 1483-1546) (లూథరన్ అండ్ ప్రొటెస్టెంట్ మిషన్ స్థాపకుడు) ఎంతో ధైర్యంతో పోప్ ఆధిపత్యాన్ని ఒంటరిగా ప్రశ్నించాడు. అక్టోబర్ 31వ తేది, క్రీ.శ. 1517వ సంవత్సరములో 'విటెన్‌బర్గ్ చర్చి' నందలి అబేధ్యమైన ద్వారపు తలుపులకు 95 ప్రశ్నలు సంధించి పోప్ ఆధిపత్యంపై ఒక్క అస్త్రాన్ని సంధించాడు. మార్టిన్ లూధర్ ఒక్క న్యాయశాస్త్ర విద్యార్థి, అగస్టియన్ సన్యాసి. మార్టిన్ లూధర్ బైబిల్‌ను జర్మన్ భాషలోనికి అనువదించి ప్రపంచ క్రైస్తవులకు గొప్ప మేలు చేశాడు.

ముఖ్యంగా మూడు పనులను పోప్ విదానాలను మార్టిన్ లూథర్ తన ఉద్యమముద్వారా నిరసించి, పోరాడి విజయం సాధించాడు. అవి 1) దేవునికి భక్తులకు మధ్యన పోప్ అడ్డుగోడగా వుండటం 2) పోప్ తనను తాను' పాంటిఫ్' గా ప్రకటించుకొని పాప పరిహార పత్రికల ద్వారా డబ్బుతో పాపాలు పరిహారిం చటం 3) నమ్మకం విశ్వాసం ద్వారా కాక స్వకార్యాలు, దానాలు ప్రధానమైనవని నమ్మించబూనటం. ఈ మూడింటిని నిరసించి తద్వారా క్రైస్తవ మతాన్ని సంస్కరించి మార్టిన్‌లూథర్ దానికి ఒక చైతన్యాన్ని , జీవాన్ని ఇచ్చాడు. అతని లక్ష్యం మార్గం ఆదర్శనీయం, అనుసరణీయం.

మార్టిన్‌లూథర్ ఒక న్యాయశాస్త్రవిద్యార్థి అగస్టియన్ సన్యాసి. ఇతను చేసిన సాయం ప్రపంచ క్రైస్తవులు మరిచిపోలేనిది. బైబిల్ లో లేని విధానాలు ఆదిమ క్రైస్తవ సమాజంలో లేని నటన, విగ్రహారాధన సన్యాస జీవితాలు మత బోధకులందరికి తప్పనిసరి కావని నిరూపించటానికి ప్రయత్నించాడు. మార్టిన్ లూథర్ ఒక ధన్యజీవి. క్రైస్తవ మతానికి ఒక సోక్రటీస్ అని అంతటి ధైర్యం మేధస్సు కల వ్యక్తిగా అతను చిరస్మరణీయుడు. మేధావి, ధైర్యశాలియైన మార్టిన్‌లూథర్‌కు దిద్దుబాటు దినము (రిఫర్మేషన్‌డే) సందర్భముగా ఇదే మానివాళి.- (గంజి శాంతి పీటర్ సాల్మన్ రాజు యమ్.ఏ.లిట్., యమ్.ఇ.డి. (పి.హెచ్.డి) ఫార్మర్ డెలిగేట్ ఏ.ఇ.యల్.సి.రాయపూడి ప్రిన్సిపాల్ డి.ఇ.డి. కాలేజ్, & నారాయణ స్కూల్స్ అండ్ కాలేజెస్ సీనియర్ లెక్చరర్, అండ్ టీచర్ .సెల్ 98495 63037)

### పాలు అడిగితే పాయాసమిస్తాం..
# కశ్మీర్ అడిగితే చీరేస్తాం

**చండీఘర్ :** పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై ఇండియన్ ఆర్మీ మెరుపుదాడులు చేసినప్పటి నుంచీ భారత్‌లో చిన్నాపెద్దా అంతా అవకాశం చిక్కినప్పుడల్లా దేశభక్తి చాటుకుంటున్నారు. ఉగ్రవాదానికి ఊతమిస్తూ భారత్‌ను దొంగదెబ్బ తీస్తోన్న పాకిస్థాన్‌పై విరుచుకుపడుతున్నారు. కశ్మీర్‌లో పాకిస్తాన్‌కుయుక్తులను ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉన్నారు. సర్జికల్ దాడుల వేళజవాన్ మనోజ్ ఠాకూర్ పాడిన కశ్మీర్‌తో రహేగీ లేకిన్ పాకిస్తాన్ నహీ రహేగీ అనేగీతం ప్రకంపనలు రేపుతునే ఉంది. వాస్తవానికి ఈ గీతం చాలా కాలంగా జనాల నోళ్లలో నానుతున్నా సర్జికల్ దాడుల తర్వాత మరింత పాపులర్ అయింది. అదే తరుణంలో పాలు అడిగితే పాయాసమిస్తాం.. కశ్మీర్ అడిగితే చీరేస్తాం అనే నినాదం కూడా ఢిల్లీ నుంచి గల్లీదాకా ప్రతి ఇంటికీ చేరింది. తమ పాఠశాల కార్యక్రమంలో ఈ చిన్నారి చేస్తున్నది కూడా అదే. వినేవారి రోమాలు నిక్కబొడుచుకునేలా ఈ చిన్నారి పాకిస్తాన్‌ను చీల్చి చెండాడింది.

## నవంబరు 1 నుంచి జన చైతన్య యాత్రలు

**పార్టీ సభ్యత్వం ఉన్న వారికే సంక్షేమపథకాలు ఎం.ఎల్.ఏ. శ్రీనివాసరావు**



**రాజధాని ప్రతినిధి ,(కొయ్యలగూడెం, అన్నంరెడ్డి సుబ్బారావు) :** నవంబరు 1వ తేదీ నుంచి తెలుగు దేశం పార్టీ జనచైతన్య యాత్రలు గ్రామగ్రామాన సంబరాలు జరుగుతాయని, పార్టీ కార్యకర్తలు, నాయకులు అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొని విజయవంతంచేయాలని పోలవరం ఎం.ఎల్.ఏ.మెడియం శ్రీనివాసరావు అన్నారు. కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎ.ఎం.సి. చైర్మన్ పారేపల్లి రామారావు ఇంటి ఆవరణలో శుక్రవారం జరిగిన నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ సమస్య కమిటి సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. తెలుగు దేశం పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమం కూడ నవంబరు 1 నుంచి ప్రారంభమవుతుందని ఆయన అన్నారు. 2014 నవంబరులో నియోజకవర్గంలో 16, 357 మంది పార్టీ సభ్యత్వాలు తీసుకున్నారని, ఇప్పుడు అంతకుమించి అధిక సంఖ్యలో పార్టీ సభ్యత్వలునమోదు కావాలని అందుకు కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని ఎం.ఎల్.ఏ.కోరారు. ఇకనుంచి తెలుగు దేశం పార్టీ సభ్యత్వం ఉన్నవారికే సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందించటంజరుగుతుందని ఎం.ఎల్.ఏ. శ్రీనివాసరావు స్పష్టం చేసారు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారులఎంపికిలో జన్మభూమికమిటిల నిర్ణయమే కీలకమన్ని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం ప్రభుత్వం అమలుపరుస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను, రాష్ట్రాభివృద్ధికి, రాజధాని అమరావతి మహానగరం నిర్మాణానికి జరుగుతున్న కృషిని గ్రామ, గ్రామాన ఇంటింటికీ వెళ్లి కార్యకర్తలు నాయకులు జనచైతన్య యాత్రలలో ప్రజలకు వివరించాలని ఎం.ఎల్.ఏ.కోరారు.





# చిరు దివ్వెల వెలుగు జిలుగుల దీపావళి







భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దీపావళి. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణలు చెబుతున్నాయి. అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినపుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెపుతోంది. చీకటిని త్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. ప్రతియేటా ఆశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. దీపాల పండుగకు ముందు రోజు ఆశ్వయుజ బహుళ చతుర్ధశి. దీన్ని నరక చతుర్ధశిగా జరుపుకుంటారు.

**దీపాలంకరణ మరియు లక్ష్మీ పూజ**
**దీపం జ్యోతిః పరంబ్రహ్మ దీపం సర్వతమోపహమ్**
**దీపేన సాధ్యతే సర్వమ్ సంధ్యా దీప నమ్మోస్తుతే**

దీపజ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా, మనోవికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సజ్జనత్వానికి, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారు. మహిళామణులంతా ఆశ్వీయుజ బహుళ చతుర్దశి నుండి కార్తీక మాసమంతా సంధ్యా సమయంలో దీపాలను వెలిగిస్తారు. చివరకు ఈ దీపాలను ముత్తయిదువులు కార్తీక పౌర్ణమికి సముద్ర స్నానాలను ఆచరించి జీవనదులలో వదులుతారు. ఇవి సౌభాగ్యానికి, సౌశీల్యానికి, సౌజన్యానికి ప్రతీకలుగా భావిస్తారు. పైగా ఈ దీపావళి శరదృతువులో అరుదెంచటం విశేషం. మనోనిశ్చలతకు, సుఖశాంతులకు అనువైన కాలమిది.

దీపాలపండుగ అయిన దీపావళి రోజున మహాలక్ష్మీ పూజను జరుపుకోవడానికి ఓ విశిష్టత ఉంది. పూర్వం దుర్వాస మహర్షి ఒకమారు దేవేంద్రుని ఆతిథ్యానికి సంతసించి, ఒక మహిమాన్వితమైన హారాన్ని ప్రసాదించాడు. ఇంద్రుడు దానిని తిరస్కార భావముతో తన వద్దనున్న ఐరావతము అను ఏనుగు మెడలో వేయగా అది ఆ హారాన్ని కాలితో తొక్కివేస్తుంది. అది చూచిన దుర్వాసనుడు ఆగ్రహము చెంది దేవేంద్రుని శపిస్తాడు. తతాలీతంగా దేవేంద్రుడు రాజ్యమును కోల్పోయి, సర్వసంపదలు పోగొట్టుకుని దిక్కుతోచక శ్రీహరిని ప్రార్థిస్తాడు. ఈ పరిస్థితిని గమనించిన శ్రీ మహావిష్ణువు దేవేంద్రుని ఒక జ్యోతిని వెలిగించి దానిని శ్రీ మహాలక్ష్మీ స్వరూపంగా తలచి పూజించమని సూచిస్తాడు. దానికి తృప్తిచెందిన లక్ష్మీదేవి అనుగ్రహంతో తిరిగి త్రిలోకాధిపత్యాన్ని, సర్వసంపదలను పొందాడని పురాణాలు చెబుతున్నాయి.

ఆ సమయంలో శ్రీ మహావిష్ణువు చెంతనే ఉండే మహాలక్ష్మీదేవిని ఇంద్రుడు ఇలా ప్రశ్నించాడు. తల్లి నీవు కేవలం శ్రీహరి వద్దనే ఉండటం న్యాయమా? నీ భక్తులను కరుణించవా? అంటాడు. దీనికి ఆ మాత సమాధానమిస్తూ.. త్రిలోకాధిపతీ.. "నన్ను త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు వారి వారి అభీష్టాలకు అనుగుణంగా మహర్షులకు మోక్షలక్ష్మీ రూపంగా, విజయాన్ని కోరేవారికి విజయలక్ష్మీగా, విద్యార్థులు నన్ను ఆరాధిస్తే విద్యాలక్ష్మీగా, ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించేవారికి ధనలక్ష్మీగా, వారి సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మీదేవిగా ప్రసన్నురాలౌతానని" సమాధానమిచ్చింది. అందుచేత దీపావళి రోజున మహాలక్ష్మిని పూజించేవారికి సర్వసంపదలు చేకూరుతాయని విశ్వాసం.

## నరక చతుర్దశి

కృష్ణుడు మరియు సత్యభామ కలిసి నరకాసురడి సైన్యాలతో పోరాడుతున్న చిత్రం.

ఆశ్వయుజ బహుళ చతుర్దశి నరక చతుర్దశిగా ప్రసిద్ధి పొందింది. నరకాసురుడు నే రాక్షసుడు చెలరేగి సాధు జనాలను పీడిస్తూ దేవ, మర్త్య లోకాలలో సంక్షోభాన్ని కలిగిస్తుంటాడు. కృతయుగంలో హిరణ్యాక్షుని వధించిన వరాహస్వామి కి, భూదేవికి అసుర సంధ్యా సమయంలో జన్మిస్తాడు నరకుడు. అతడు లోక కంటకుడైనా మహావిష్ణువు వధించరాదని, తల్లియైన తన చేతిలోనే మరణించేలా వరం పొందుతుంది భూదేవి. మహావిష్ణువు ద్వాపరయుగంలో శ్రీకృష్ణ భగవానునిగా అవతరించినప్పుడు భూదేవి సత్యభామగా జన్మిస్తుంది.

అప్పటికి నరకాసురుడు లోక కంటకుడై చేస్తున్న అధర్మకృత్యాలను అరికట్టడానికి సత్యభామా సమేతంగా తరలి వెళ్తాడు శ్రీకృష్ణుడు. వారి మధ్యజరిగిన భీకర సంగ్రామంలో భూదేవి అంశ అయిన సత్యభామ శరాఘాతాలకు మరణిస్తాడు నరకుడు. తన పుత్రుని పేరైనా కలకాలం నిలిచి ఉండేలా చేయమని సత్యభామ ప్రార్థించడంతో ఆ రోజు నరక చతుర్థశిగా పిలువబడుతుందని వరం ప్రసాదిస్తాడు శ్రీకృష్ణుడు. నరకుని చెరనుండి సాధుజనులు,' బొద్దు పాత్యంపదహారువేలమంది రాజకన్యలు విడిపించబడ్డారు, ధర్మం సుప్రతిష'మైంది.

నరకాసురుని పీడ విరగడైందన్న సంతోషంతో ఆ మరుసటి రోజు ప్రజలు సంబరాలు జరుపుకుంటారు. ఈ సంబరాలు జరుపుకునే రోజు అమవాస్య కావడంతో, చీకటిని పారద్రోలుతూ ప్రజల దీపాలతో తోరణాలు వెలిగించి, బాణాసంచా కాల్చి వేడుక చేసుకున్నారు. కాలక్రమంలో అదే దీపావళి పర్వదినంగా మారింది.

దీపావళి అంటే దీపోత్సవం. ఆ రోజు దీప లక్ష్మి తన కిరణాలతో




అమావాస్య చీకట్లను పాలద్రోలి జగత్తును తేజోవంతం చేస్తుంది. ఆ వేళ సర్వశుభాలు, సంపదలు ప్రసాదించే లక్ష్మీదేవిని పూజించడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం. దివ్వెల పండుగ దీపావళినాడు లక్ష్మీదేవిని పూజించడానికి కారణం శాస్త్రాలలో క్రింది విధంగా చెప్పబడింది.

**తైలే లక్ష్మీర్జలే గంగా దీపావళి తిథౌవసేత్!**
**అలక్ష్మీ పరిహారార్థం తైలాభ్యంగో విధీయతే!.**

దీపావళినాడు నూనెలో ( ముఖ్యంగా నువ్వులనూనె) లక్ష్మీదేవి, నదులు, బావులు, చెరువులు మొదలైన నీటి వనరులలో గంగాదేవి సూక్ష్మ రూపంలో నిండి వుంటారు. కనుక ఆ రోజు నువ్వుల నూనెతో తలంటుకుని సూర్యోదయానికి ముందు నాలుగు ఘడియలు అరుణోదయ కాలంలో అభ్యంగన స్నానం తప్పకుండా చేయాలి. ఇలా చేయుడం వల్ల దారిద్ర్యం తొలగుతుంది, గంగానదీ స్నాన ఫలం లభిస్తుంది, నరక భయం ఉండదనేది పురాణాలు చెపుతున్నాయి.

అమావాస్యనాడు స్వర్గస్థులైన పితరులకు తర్పణం విడవడం విధి కనుక దీపావళినాడు తైలాభ్యంగన స్నానం తరువాత పురుషులు జలతర్పణం చేస్తారు. యమాయ తర్పయామి, తర్పయామి తర్పయామి' అంటూ మూడుసార్లు దోసెట్లో నీరు విడిచిపెట్టడం వల్ల పిత ృదేవతలు సంతుష్టిచెంది ఆశీర్వదిస్తారు.

స్త్రీలు అభ్యంగన స్నానానంతరం కొత్త బట్టలు కట్టుకుని ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు తీర్చి గుమ్మాలకు పసుపు, కుంకుమలు రాసి మామిడాకు తోరణాలు కట్టి సాయంత్రం లక్ష్మీపూజకు సన్నాహాలు చేసుకొంటారు. రకరకాలైన రుచికరమైన భక్ష్యభోగ్యాలతో నైవేద్యానికి పిండివంటలు సిద్ధం చేయడం, మట్టి ప్రమిదలలో నువ్వుల నూనె పోసి పూజాగ ృహంలో, ఇంటి బయట దీప తోరణాలు అమర్చడం, ఆ రోజంతా ఎక్కడలేని హడావుడి, ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తాంటాయి.

## సత్యం-శివం-సుందరం

పంచభూతాలలో ప్రధానమైనది అగ్ని. ఈ అగ్ని ప్రాణికోటి మనుగడకు ఉపకరించే తేజస్సును, ఆహారాన్ని ఐహికంగాను, విజ్ఞాన ధర్మగరిమను ఆధ్యాత్మికంగాను ప్రసాదిస్తుంది. ఈ దీపాల వెలిగింపు ద్వారా మూడు రంగులు ప్రధానంగా మనకు గోచరమవుతాయి. నీలము, పసుపు, తెలుపు- ఈ మూడు రంగులు మానవ మనుగడకు అవశ్యకమైన సత్త్వరజస్తమోగుణాల సమ్మేళనంగా ఆర్యులు చెబుతుంటారు. ఈ మూడు రంగులను జగతిని పాలించే లక్ష్మి, సరస్వతి, దుర్గలుగా భావిస్తారుట పౌరాణికులు. అంతేకాక సత్యం-శివం-సుందరం - అవి దీప ప్రజ్వలన ద్వారా త్రిజగన్మాతలను ఆరాధించినట్లును, మానవులకు విజ్ఞానం, వివేకం, వినయాలకు సంకేతమని సందేశాత్మకంగా గైకొంటారు భారతీయులు.

**అంధతమిస్రంచ దక్షిణాయనమేవచ**
**ఉత్తరాయణే తస్మా జ్యోతిర్దానం ప్రశస్వతే**

అంధ తమ్రస్సమనేది ఒక నరకం, దక్షిణాయన పాపకాలం నుండి తప్పించుకొని తరించడానికి ఉత్తరాయణ పుణ్యకాలంలో జ్యోతిని దానం చేయుట ఉత్తమోత్తమమైన కార్యంగా భావిస్తారు హైందవులు. ఆశ్వయుజ మాసంలో వచ్చే బహుళ చతుర్ధశి, అమావాస్యలు పరమ పవిత్ర పర్వదినాలు. భక్తి విశ్వాసాలతో, ఆనందోత్సాహాలతో దేశమంతటా పిల్లలూ, పెద్దలూ అందరూ కలసి జరుపుకునే పండుగ రోజులివి.

**దిబ్బు దిబ్బు దీపావళి**
**దిబ్బు దిబ్బు దీపావళి**
**మళ్ళీ వచ్చే నాగులచవితి**

అంటూ చిన్న పిల్లలంతా గోగునార కట్టలకి చిన్న చిన్న గుడ్డ ముక్కల్ని కట్టి వెలిగించి దిష్టి తీయడాన్ని మనం సంప్రదాయంగా కొన్ని ప్రాంతాలల్లో చూస్తూంటాం. సాయంత్రం ప్రదోష సమయంలో దీపాలు వెలిగించి, ముందుగా పిల్లలు దక్షిణ దిశగా నిలబడి దీపం వెలిగించడాన్ని ఉల్కాదానం అంటారు. ఈ దీపం పిత ృదేవతలకు దారి చూపుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ఆ దీపం వెలిగించిన తరువాత కాళ్ళు కడుక్కుని ఇంటిలోపలకు వచ్చి తీపి పదార్థం తింటారు. అటు తరువాత పూజాగ ృహంలో నువ్వులనూనెతో ప్రమిదలు వెలిగించి దీపలక్ష్మికి నమస్కరించి కలశంపై లక్ష్మీదేవిని అవాహన చేసి విధివిధానంగా పూజిస్తారు.

పూజానంతరం అందరూ ఉత్సాహంగా బాణాసంచా కాల్చడానికి సంసిద్ధులౌతారు. చిచ్చుబుడ్లు, విష్ణుచక్రాలు, భూచక్రాలు, మతాబులు, కాకరపువ్వొత్తులు, కళ్ళు మిరుమిట్లుగొలుపుతుంటే మరో ప్రక్క సీమటపాకాయల ధమధమ ధ్వనులతో మ్రోగుతుంటాయి పరిసరాలన్నీ. ఈ విధంగా బాణాసంచా కాల్చడానికి ఒక ప్రయోజనం చెప్పబడింది పురాణాలలో, ఆ వెలుగులో, శబ్దతరంగాలలో దారిద్ర్య దు:ఖాలు దూరంగా తరిమి వేయుబడి లక్ష్మీకటాక్షం సిద్ధిస్తుందని, అంతేకాక వర్షం తేమతో పుట్టుకువచ్చే క్రిమి కీటకాలు బాణాసంచా పొగలకి నశిస్తాయి. అసుర నాశనానికి, ధర్మ ప్రతిష'పనకు గుర్తుగా అమావాస్యనాడు జరుపుకునే దీపావళి పండుగనాడు లక్ష్మీదేవికి ప్రతీకగా వెలుగులు విరజిమ్మే దీపలక్ష్మిని పూజించడం సర్వశుభాలు ప్రసాదిస్తుంది.

దీపావళి చుట్టూ అనేకానేక కథలు ఉన్నాయి. శ్రీకృష్ణుడు సత్యభామ సహకారంతో నరకాసురుణ్ణి వధించాడు గనుక ప్రజలు ఆనందంతో మరునాడు దీపావళి సంబరం చేసుకుంటారని ఒక కథ. ఇంకో కథకూడా ఉంది. లంకలో రావణుని సంహరించి, రాముడు సీతాసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు ప్రజలు ఆనందంతో ఈ పండుగ జరుపుకున్నారని చెబుతారు. ఉత్తరాదివారు ముఖ్యంగా వ్యాపారులు దీపావళి రోజును కొత్త సంవత్సరంగా పాటిస్తారు. ఆ రోజు లక్ష్మీదేవి పూజచేసి కొత్త ఖాతా పుస్తకాలు తెరుస్తారు. దీపావళి పండుగల్లాంటివే ప్రపంచంలోని అన్ని సమాజాల్లోనూ ఉన్నాయి.







## తుళ్ళూరులో మురుగు తరలింపుకు చర్యలు



**రాజధాని ప్రతినిధి - తుళ్ళూరు :** మండల కేంద్రమైన తుళ్ళూరులో మురుగు తరలింపుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటికే గ్రామంలోని పలు కాలనీలలో మురుగు తరలించేందుకు సైడ్ కాల్వలు నిర్మించారు. ఇందులో భాగంగా ప్రధానమైన కాల్వలను నిర్మించే పనుల్లో పడ్డారు. దళితవాడలోని కమ్యూనిటీ హాలు దగ్గర నుంచి ఆర్.సి.యం. చర్చి సమీపంలోని ప్రధాన కాలువ వరకు మురుగునీటిని తరలించేందుకు నూతనంగా డ్రైనేజ్ కాల్వను నిర్మిస్తున్నారు.

## గుంతలమయంగా ఐనవోలు- తుళ్ళూరు రహదారి



**రాజధాని ప్రతినిధి - తుళ్ళూరు :** ఐనవోలు- తుళ్ళూరు మధ్య నిర్మించిన తారురోడ్డు గుంతల మయంగా మారింది. 2010లో ఐనవోలు నుంచి శాఖమూరు,నేలపాడు మీదుగా మండల కేంద్రమైన తుళ్ళూరుకు వెళ్ళేందుకు నిర్మించిన రహదారి శిథిలావస్థకు చేరుతోంది. రూ.138.03 లక్షలతో 7.5కిలోమీటర్ల పొడవుతో నిర్మించిన తారురోడ్డు అనతి కాలంలోనే గుంతలమయంగా మారి రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.ప్రయాణీకులతో పాటు శాఖమూరు నుంచి విద్యార్థులు ఈ రోడ్డు మార్గానే ఐనవోలులోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్‌కు వెళుతుంటారు.రోడ్డు గుంతల మయంగా మారడంతో వాహనదారులతోపాటు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రోడ్డు మరమత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రాజధానిలో తొలగని కట్టెల పొయ్యి అగచాట్లు



**రాజధాని ప్రతినిధి - తుళ్ళూరు :** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వంట గ్యాస్‌ను పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటోంది. ప్రతి కుటుంబానికి గ్యాస్ కనెక్షన్‌ను రాయితీ ధరపై అందజేసేందుకు తంటాలు పడుతోంది .ఆర్ధికంగా భారమైన ప్పటికి ప్రతి మహిళకు కట్టెల పొయ్యి నుంచి విముక్తి కలిగించాలని సంకల్పించింది.అయినప్పటికీ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడంతో కొంతమంది మహిళలు వెనుకపడుతున్నారు. రాజధాని ప్రాంతంలో వ్యవసాయ భూముల్లో పిచ్చి చెట్లు, ఇతర వంటకు వినియోగించే కట్టెలు సమృద్ధిగా దొరుకుతుండడంతో గ్యాస్ పొయ్యిలకు బదులు కట్టె పొయ్యిలను వినియోగిస్తున్నారు. ఇందుకు ఈ చిత్రంలో కనిపిస్తున్న మహిళలే ఉదాహరణ. మండల పరిధిలోని ఐనవోలు గ్రామానికి చెందిన మహిళలు రాజధానిలోని పొలాల్లో నుంచి కట్టెలను తీసుకెళుతుండగా రాజధాని వార్తలు కెమెరాలో క్లిక్ అని బంధించింది.

## ఇళ్లపై వేలాడుతున్న కరెంటు తీగలు



**రాజధాని ప్రతినిధి - మందడం :** మండల పరిధిలోని మందడంలో హైటెన్షన్ విద్యుత్ తీగలు ఇళ్లపై వేలాడుతున్నాయని దీంతో ఎప్పుడూ ఎటువంటి ప్రమాదం వాటిల్లుతుందోనని స్థానికులు హడలి పోతున్నారు. రాజధాని నేపథ్యంలో రెండు, మూడు అంతస్థుల భవనాల నిర్మాణం జరుగుతోంది. గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఎత్తు పెంచి ఏర్పాటు చేయకపోవడంతో భయపడుతున్నామని స్థానికులు చెబుతున్నారు.గ్రామానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి మాట్లాడుతూ విద్యుత్ శాఖాధికారులకు, మంత్రి నారాయణకు కరెంటు తీగలు ఎత్తు పెంచడం విషయమై పలుమార్లు విన్నవించామని, అయిన ఫలితం లేకుండా పోయిందని చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## పేదలకు 4 లక్షల ఇళ్లు

### మూడు దశల్లో నిర్మాణం.2017 నాటికి పూర్తి

**రాజధాని, ప్రతినిధి- అమరావతి :**ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం కింద పేదలకు కేటాయించిన ఇళ్లను 2017 నాటికి పూర్తి చేయాలని మంత్రి కిమిడి మృణాళిని అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె వెలగపూడిలోని సచివాలయంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజల కోసం నాలుగు లక్షల ఇళ్లు నిర్మింస్తున్నామని మంత్రి తెలిపారు. గృహ నిర్మాణానికి అవసరమయ్యే ఇటుకలు తయారు చేసే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించుబోతున్నట్లు తెలిపారు. ఒక్కో నియోజకవర్గానికి మంజూరు చేసిన 1250 గృహాలను మూడు విడతలుగా పూర్తి చేయాలని ఆదేశించారు. జనవరిలో 450,ఫిబ్రవరిలో400, మార్చిలో 400 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని చెప్పారు. ఎన్టీఆర్ గ్రామీణ పథకం(కేంద్ర ప్రభుత్వ నిధులతో)ఇళ్లకు నవంబరు 10లోగా దరఖాస్తులు స్వీకరించి.. అర్హుల జాబితాలను అవాస్ స్టాఫ్‌లో ఉంచి, నవంబరు 15లోగా ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణాల్లో పారదర్శకత పాటించడానికి జియోట్యాగింగ్‌ను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. హుద్ హుద్ బాధితులకు సెప్టెంబరు నెలాఖరుకు విశాఖపట్నంలో 786 గృహాలు పూర్తిచేసి అందించనున్నట్లు చెప్పారు.



మంత్రి కిమిడి మృణాళిని

# విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత

### పురపాలక శాఖామంత్రి నారాయణ

**రాజధాని వార్తలు, కోనసీమ ప్రతినిధి-జిఎన్.రావ్ :** విద్యకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోన్న అధిక ప్రాధాన్యతతో ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ హబ్‌గా మారిందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి పి.నారాయణ అన్నారు. అమలాపురం పురపాలక సంఘ పరిధిలో ఏర్పాటుచేసిన పలుఅభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. కొంకాపల్లి జవహర్‌లాల్ నెహ్రూ పురపాలకసంఘ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులతో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కఠోర శ్రమతో విద్యను అభ్యసిస్తే అనుకున్న లక్ష్యాలను సులువుగా చేరుకుంటారన్నారు. ఇంటర్మీడియట్ తరువాత ఉత్తమ ప్రొఫెషనల్ కోర్సుల్లో సీట్లు కార్పోరేట్ పాఠశాల విద్యార్థులకు వచ్చేవని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాధించలేకపోయారని దీన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్, జడ్పి, ప్రభుత్వ పాఠశాలల్లో కెరీర్ ఫౌండేషన్ కోర్సులను ప్రారంభించామన్నారు. 1991లో ఆల్ ఇండియా స్థాయిలో 5వేల ఐఐటి సీట్లలో వంద సీట్లు మాత్రమే ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయని, ఇవి కూడా ఉన్నతస్థానంలో ఉండే వారి పిల్లలకు మాత్రమే వచ్చాయన్నారు. మిగిలిన సీట్లన్ని నార్త్ ఇండియా విద్యార్థులకే వెళ్లిపోయాయన్నారు. అప్పుడు ప్రత్యేకంగా ఐఐటిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సిలబస్ తయారుచేసి ఏడుగురు సాధారణ విద్యార్థులతో ప్రయోగించామని దాని ఫలితంగా 2010లో ఆల్ ఇండియాస్థాయిలో ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానంలో ఉండడంతో పాటు 10లోపు ర్యాంకులు 6, వందలోపు ర్యాంకులు 20 వచ్చాయని, 2011లో కూడా ఏపిలో 10లోపు ర్యాంకులు 6 వచ్చాయని మంత్రి అన్నారు. 69 సంవత్సరాల ఐఐటి చరిత్రలో ఆంధ్రప్రదేశ్ 2010 సంవత్సరంలో ఎంతో చరిత్ర సృష్టించిందన్నారు. 2019 నాటికి ఆల్ ఇండియా స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ఐఐటిలో 50 శాతం సీట్లు కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో అన్ని మున్సిపల్, జడ్పి, ప్రభుత్వ పాఠశాలల్లో కెరీర్ ఫౌండేషన్ కోర్సులు ప్రారంభించడం వలన ఈరకమైన ఘనవిజయం సాధించగలుగుతున్నామని అన్నారు. విద్యార్థుల తల్లితండ్రులు కూడా పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులతో





విద్యార్థుల ప్రగతిపై వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు 80శాతం తల్లితండ్రులు వస్తే ప్రభుత్వ పాఠశాలలకు 10శాతం మాత్రమే వస్తున్నారని అన్నారు. కెరీర్ ఫౌండేషన్ కోర్సుల వలన కలుగుతున్న ప్రయోజనాలపై విద్యార్థుల అభిప్రాయాలను మంత్రి అడిగారు. ఇంటర్మీడియట్ తరువాత ఉన్నత చదువులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని విద్యార్థులు మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, వైస్‌చైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, ఎమ్మెల్సి రవికిరణ్‌వర్మ, జడి.పి.చైర్మన్ నామన రాంబాబు, మెట్ల రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

### పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

పురపాలక శాఖామంత్రి పి.నారాయణ అమలాపురం పట్టణంలోని ఎన్‌టిఆర్ మార్గ్‌లోని కాటన్‌పార్కులో ఏర్పాటుచేసిన శివుడు, బుద్ధుని విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం రూ.2కోట్లతో చేపట్టబోయే తామరచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. తదుపరి స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో రూ.1కోటితో గడియార స్తంభం ఆధునీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ముందుగా పురపాలకశాఖా మంత్రి పి.నారాయణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి , హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్పను పరామర్శించారు. కాకినాడ సంజీవని ఆసుపత్రిలో లిఫ్ట్ ప్రమాదంలో గాయపడిన ఉపముఖ్యమంత్రిని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపముఖ్యమంత్రిని పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, జడ్పిచైర్మన్ నామన రాంబాబు, ఎమ్మెల్సిలు రెడ్డి సుబ్రహ్మణ్యం, కె.రవికిరణ్‌వర్మ, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, బండారు సత్యానందరావు, ఏవి.సూర్యనారాయణ, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, మెట్ల రమణబాబు, బిసి కార్పోరేషన్ డైరక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, వైస్‌చైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు, ఏఎంసి చైర్మన్ గునిశెట్టి చినబాబు, అల్లవరం టిడిపి అధ్యక్షులు దాట్ల గోపిరాజు, జడ్పిటిసిలు నాగిడి నాగేశ్వరరావు, గంగుమళ్ల కాశీఅన్నపూర్ణ, అధికారి జయవెంకటలక్ష్మి, వేగిరాజు ప్రవీణ, దేశంశెట్టి లక్ష్మీనారాయణ, ముమ్మిడివరం ఏఎంసి చైర్మన్ గొలకోటి దొరబాబు, అమలాపురం మాజీ ఏఎంసి చైర్మన్ అల్లాడి సోంబాబు, నల్లా స్వామి, గల్లా రాము, గోకరకొండ హరిబాబు, బోనం సత్యప్రసాద్ తదితరులు ఉన్నారు.

# 98 ఎకరాల వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం

**రాజధాని వార్తలు, కోనసీమ ప్రతినిధి-జిఎన్.రావ్ :** అమలాపురం పట్టణం పరిసర ప్రాంతాల్లో సుమారు 98 ఎకరాల వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతమైనట్లు వక్ఫ్ బోర్డు గుర్తించింది. సుమారు ఈ భూముల విలువ రూ.600 కోట్ల పైబడి ఉంటుందని అంచనాలు వేస్తున్నారు. వివరాల ప్రకారం అమలాపురం పట్టణంలో 28ఎకరాలు, అమలాపురం రూరల్ మండలంలో 70ఎకరాలు మొత్తం 98ఎకరాల భూములను గుర్తించిన రెవెన్యూశాఖ ఆ భూముల్లో ఆంక్షలు విధించింది. దశాబ్ధాల కాలం క్రిందటే ఈ భూములు అన్యాక్రాంతమైనట్లు తెలుస్తోంది. కోనసీమ వ్యాప్తంగా వక్ఫ్ బోర్డుల ఆస్తులు వందల ఎకరాల్లో ఉన్నట్లు ముస్లిం మైనార్టీ వెల్ఫేర్‌బోర్డు కార్యదర్శి గుర్తించారు. రాష్ట్ర విభజన అనంతరం వక్ఫ్ బోర్డు భూములు ఎక్కడ ఉన్నాయో గుర్తించి క్రయవిక్రయాలు జరగకుండా నిరోధించాలని ఆ బోర్డు నుంచి జిల్లా రెవెన్యూశాఖకు ఆదేశాలు అందాయి. దీనిలో భాగంగా 1957కు పూర్వం అమలాపురం పట్టణంలో 27ఎకరాల 95సెంట్లు, అమలాపురం రూరల్ మండలం తాండవపల్లి, సమనస, భట్నవిల్లి గ్రామాల్లో 70ఎకరాల భూములు ఉన్నట్లు గుర్తించారు. ఈ ముస్లిం మైనార్టీ సంస్థకు చెందిన భూములుగా రెవెన్యూ అడంగళ్‌లో వివిధ సర్వే నంబర్లలో ఉన్నాయి. ఈ భూములను కొందరు వ్యక్తులు ఆక్రమించుకుని బినామీ రికార్డులు సృష్టించి క్రయవిక్రయాలు జరపడం ద్వారా డాక్యుమెంట్లను సృష్టించుకున్నారు. రిజిస్ట్రేషన్ పరంగా ఎటువంటి అవరోధం లేకుండా చూసుకోవడంతో పాటు ఆ ఆస్తులను భారీ ధరలకే అమ్మకాలు జరిపారు. అయితే నిషేధిత జాబితాలో 98 ఎకరాల ఈ భూములను ,మైనార్టీ ఆస్తులను సంరక్షించే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం రెవెన్యూ శాఖ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ముగ్గురు ఉన్నత అధికారులు అమలాపురం పరిసర ప్రాంతాల్లో పర్యటించి ఈ భూముల వివరాలు సేకరించారు. ఈ భూముల్లో భవిష్యత్తులో ఎటువంటి లావాదేవీలు జరుపకుండా లిఖిత పూర్వక ఆదేశాలను ఆర్డివొ అందించారు. అమలాపురం పట్టణంలో 455 సర్వే నంబర్‌లో ఉన్న 27ఎకరాల 95సెంట్లు భూముల్లో రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని ఆర్డివొ ఆదేశాలు జారీచేశారు. అమలాపురం పట్టణంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గుడి సమీప ప్రాంతంలోని భూఅమ్మ ఆస్తులుగా పిలువబడే ప్రాంతంలో ఉన్న విలువైన కట్టడాలు గల భూములు ఈ జాబితాలో ఉన్నాయి. 2016 జాతీయ రహదారిని ఆనుకుని దొమ్మేటివారి వీధి, మున్సిపల్ పార్కు, కమిషనర్ క్వార్టర్స్ పరిసర ప్రాంతాలు, వడ్డిగూడెంలో ఒకవైపు భూములు, ఆ ప్రాంతంలో వేరేచోట భూములును రెవెన్యూ శాఖ గుర్తించింది. ఈ భూముల్లో ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, వాణిజ్య, నివాసిత భవనాలు, విద్యాసంస్థల భవనాలు, ఎన్నో కట్టడాలు ఉన్నాయి. గతంలో ముస్లిం కుటుంబ సభ్యులే ఈ భూములు అమ్మకాలు జరపడం ద్వారా భారీగా కోట్లు సంపాదించారని తెలుస్తోంది. దీనిపై అమలాపురం ఆర్డివొ జి.గణేష్‌కుమార్ వివరణ ఇస్తూ అమలాపురం పట్టణంలో 27ఎకరాల 95సెంట్లు, అమలాపురం రూరల్ మండలంలో తాండవపల్లి, సమనస, భట్నవిల్లి గ్రామాల్లో 70 ఎకరాల భూమలు ఉన్నాయని అవి వక్ఫ్ బోర్డు ఆస్తులుగా రెవెన్యూ రికార్డులు ధ్రువీకరిస్తున్నాయని, వక్ఫ్ బోర్డు కార్యదర్శి ఆదేశం మేరకు ఆయా భూముల్లోని సర్వేనంబర్లు రిజిస్ట్రేషన్లు జరగకుండా నిలుపుదల చేస్తూ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి ఉత్తర్వులు ఇచ్చారు. తదుపరి ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఈ వ్యవహారంపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# ఆర్‌ఎస్‌ఎస్ దళిత వ్యతిరేకి

సమాజంలో దళిత, దళితక్రైస్తవులు, బడుగు బలహీన వర్గాలకు అనుకూలమని ఆర్.ఎస్.ఎస్, వి.హెచ్.పి భజరంగ్‌దళ్, గోసంరక్షణసమితి చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కోఆర్డ్‌నేటర్ యం. డేవిడ్ లివింగ్‌స్టన్ అన్నారు. స్థానిక బేతస్థ ప్రేయర్‌హౌస్ 53వ వార్షికొత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన పాస్టర్ల విశ్వాసుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిదిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో అసహానానికి సంఘపరివార్ శక్తులేనని ఆయన ఉద్ఘాటించారు. హిందూ సేన, గోసంరక్షణ కమిటిల పేరుతో దేశంలో దళిత, బడుగు బలహిన వర్గాల ప్రజలపై దాడులకు తెగబడుతున్నారని, మరోక ప్రక్క దళితులపై సవతితల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నారని వాపోయారు. హిందూ పరిరక్షణ శక్తులు స్వేచ్ఛకు, సమతకు, సమసమాజ స్థాపనకు కృషిచేయాలని ఆయన కోరారు.

### ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటి మండల అధ్యక్షునిగా బోర్డ్ జే.ఇమ్మానుయేలు రాజు

అసోసియేషన్ ఆఫ్, ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్‌కౌన్సిల్ పెనుగోడ మండలం అధ్యక్షుని స్థానిక బేతస్థ ప్రేయర్‌హౌస్ సంఘ కాపరి రెవరెండ్ బోర్డ్ జే.ఇమ్మానుయేలు రాజును సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సంఘకాపరులకు గుర్తింపుకార్డులు అందజేశారు. 55సం॥క్రైస్తవ మత బోధకునిగా



సేవలు చేసిన సీనియర్ పాస్టర్ రెవరెండ్ బిషప్‌బోర్డు, సామ్యేల్ బాబురావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రెవరండ్ పీ. ఆశీర్వాదం, కోశాదికారి డి.డేవిడ్, వెలుగుజ్యోతి ఎడిటర్.యన్.విజయరాజు, దళిత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బోర్డ్ విక్టర్ బాబు, పేస్ ఇండియా ఆర్గనైజేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చవ్వాకుల భరత్‌కుమార్, పాస్టర్ డి.మోహన్‌రావు, ఏబిఏన్‌జి లాజర్, విశ్వాసులు పాల్గొన్నారు.

## శ్రీవీరేశ్వరుని హుండీ ఆదాయం రూ.15,27,600

**రాజధాని వార్తలు, కోనసీమ ప్రతినిధి-జిఎన్.రావ్ :** జిల్లాలోని ఐ.పోలవరం మండలం మురమళ్లలో ప్రసిద్ధి చెందిన శ్రీభద్రకాళీ సమేత వీరేశ్వరస్వామివారి ఆలయం హుండీని లెక్కించగా రూ.15లక్షల 27వేల 600 వచ్చినట్లు ఆలయ ఈవొ బళ్ల నీలకంఠం తెలిపారు. ఆలయ హుండీలను పాలకమండలి సభ్యుల సమక్షంలో లెక్కించగా నగదుతో పాటు 43గ్రాముల బంగారం, 300గ్రాములు వెండి వచ్చింది. ఈ ఆదాయం 14నెలల హుండీ ఆదాయంగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయశాఖ తనిఖీదారు జె.రామలింగేశ్వరరావు, ఆలయ చైర్మన్ జంపన భీమరాజు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## ముద్రగడ కాపు సత్యాగ్రహ పాదయాత్ర రూట్ మ్యాప్ రూపకల్పన

### కాపు రిజర్వేషన్ పోరాట సమితి నేత నల్లా విష్ణు



**రాజధాని వార్తలు, కోనసీమ ప్రతినిధి-జిఎన్.రావ్ :** వచ్చేనెల నవంబర్ 16వ తేది నుంచి కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం ఆధ్వర్యంలో రావులపాలెం నుంచి అంతర్వేది వరకు కాపు సత్యాగ్రహ పాదయాత్రకు రూట్ మ్యాప్‌ను రూపొందిస్తున్నట్లు కాపు రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ నల్లా విష్ణుమూర్తి తెలిపారు. అమలాపురంలోని తన స్వగృహంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు, నల్లా పవన్, జెఏసి నేతలు పాల్గొని యాత్రకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా 1994లో కాపులు నిర్వహించిన సైకిల్ యాత్రలో కొందరు కాపు ఉద్యమకారులు రక్తం చిందించిన రావులపాలెం నుంచే ఈ యాత్ర ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ యాత్ర కొత్తపేట, అయినవిల్లి మండలం మీదుగా అమలాపురం చేరుకుని దివంగత ఉద్యమనేత నల్లా సూర్యచంద్రరావు ఘాట్ వద్ద నివాళులు అర్పించి అనంతరం అంతర్వేది చేరుతుందని అన్నారు. ఈ యాత్ర ఐదు రోజుల పాటు జరగనుంది. పాదయాత్ర శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని డిమాండ్ల సాధనే లక్ష్యంగా యాత్ర సాగేలా నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలో నియమిస్తున్న కమిటీలు సహకరించనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు నేతలు మామిళ్లపల్లి రాజారావు, అరిగెల బాబి, ముచ్చర్ల నాయుడు, గొలకోటి బుట్టో, మామిళ్లపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయం పథకం అమలులో
# పశ్చిమ గోదావరి జిల్లాదే ప్రథమస్థానం

- సారాతయారీ...అమ్మకాలు అరికట్టటంలో 90 శాతం ఫలితాలు సాధించిన జిల్లా.
- ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు ఎ.ఇ.ఎస్.నాగేంద్రరావు

**రాజధాని ప్రతినిధి ,(కొయ్యలగూడెం, అన్నంరెడ్డిసుబ్బారావు) :** సారాను అరికట్టటానికి ప్రభుత్వం చేపట్టిన నవోదయం కార్యక్రమం అమలులో పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని ఎక్సైజ్ అండ్ ఎన్ ఫోర్స్ మెంటు జిల్లా అసిస్టెంటు సూపరింటిండెంటు (ఎ.ఇ.ఎస్) .ఆర్.నాగేంద్రరావు చెప్పారు. జిల్లాలో 192 గ్రామాలలో సారాతయరీ అమ్మకాలు జరిగేవని, నవోదయం కార్యక్రమం అమలు ద్వారా అన్నిగ్రామాలలో 90 శాతం సారా ఉత్పత్తి అమ్మకాలు, సారా త్రాగటాన్ని అరికట్టటం జరిగిందని తెలిపారు. మధ్యాహ్నం కొయ్యలగూడెం మండల పరిషత్ కార్యాలయంలోని ఎం.పి.డి.ఓ.ఛాంబర్‌లో ఎక్సైజు, ఎన్‌ఫోర్స్ మెంటు సి.ఐ అజయ్ కుమార్ తో కలిసి విలేకర్లతో మాట్లాడారు. నవోదయం కార్యక్రమంలో భాగంగానే జిల్లాలోని సారా బాధిత 192 గ్రామాలలోని 19 వేలమంది వృద్ధులకు మానవతా దృకృథంతో ఎక్సైజు ఎన్‌ఫోర్స్ మెంటు శాఖ 19 వేల దుప్పట్లను పంపిణీ చేసే సేవాకార్యక్రమంచేపట్టిందని ఆయన చెప్పారు. ఈ ఏడాది విద్యాసంవత్సరం ప్రారంభంలో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు 28 వేల నోట్లుపుస్త కాలను తమశాఖ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పుడు చలికాలం సమిపించిందని వృద్ధులకు దుప్పట్లు పంపిణీని చేపట్టినట్లు వివరించారు. సారాను



కొయ్యలగూడెం మండల పరిషత్ కార్యాలయం వద్ద విలేకర్లతో మాట్లాడుతున్న ఎ.ఇ.ఎస్.ఆర్.నాగేంద్రరావు సి.ఐ అజయ్ కూమార్

అరికట్టటంతో సారాప్రభావిత, పీడిత గ్రామాలలో మరణాలశాతం తగ్గిందని, నవోదయం కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని, సారాతయారీ, వినియోగాన్ని నూరుశాతం అరికట్టటానికి ఎక్సైజు, ఎన్‌ఫోర్స్ మెంటుశాఖ నిరంతరాయంగా పాటుపడుతుందని చెప్పారు. ప్రభుత్వంనుంచి వృద్ధాప్య పెన్షన్‌లు అందుకొంటున్న వృద్ధుల జాబితాలను, వివరాలను ఎం.పి.డి.ఓ కార్యాలయాలనుంచి సేకరించి వృద్ధులందరికీ దుప్పట్లు పంపిణీ చేయటం జరుగుతుందని ఆయన అన్నారు. ఎం.పి.డి.ఓ.ఎం రాజు సమావేశంలో పాల్గొన్నారు.

## మున్సిపల్ స్కూళ్లల్లో ఆంగ్ల మాధ్యమం

### వచ్చే ఏడాది నుంచి అమలు

**అమరావతి, రాజధాని ప్రతినిధి :** వచ్చే విద్యా సంవత్సరం నుంచి పూర్తిస్థాయిలో రాష్ట్రంలోని ప్రతి మున్సిపల్ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం ప్రారంభం కానుంది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో కొన్ని మున్సిపల్ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియాన్ని ప్రవేశపెట్టేందుకు అవసరమైన విధానాల రూపకల్పనకు గతంలో 12 మంది సభ్యులతో ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా అన్ని మున్సిపల్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టేందుకు అనుమతిస్తూ ... ఇందుకు తగిన మార్గదర్శకాలను మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి కరికాల వలవన్ మంగళవారం జారీచేశారు. ప్రాథమిక పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు మొత్తం100 మంది విద్యార్థులు, ఐదుగురు ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలలో ఇంగ్లీష్ సెక్షన్లు ఏర్పాటుచేయాలి. 100 మందికి మించి విద్యార్థులున్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6,7,8 తరగతులను ఆంగ్ల మాధ్యమంలోకి మార్చాలి. ఈ పాఠశాలల్లోని ఒకటి నుంచి ఐదు తరగతులు కూడా యథావిధిగా మార్చాలి. వంద మంది విద్యార్థులు దాటి ఉన్న ఉన్నత పాఠశాలల్లో 6,7,8 తరగతులను ఇంగ్లీషు మీడియంలోకి మారుస్తారు.

## ముస్లింలా ను మార్చాలనే ప్రతిపాదన రాజ్యాంగ విరుద్ధం

**ముస్లిం మహిళా అధ్యక్షురాలు ఫాతిమున్నీసా**

**రాజధానిప్రతినిధి,(మంగళగిరి) :** యూనిఫాం సివిల్ కోడ్ ద్వారా ముస్లిం పర్సనల్ లాను మార్చాలనే ప్రతిపాదన రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం మహిళా అధ్యక్షురాలు ఫాతిమున్నీసా అన్నారు. అంజుమన్ షాదిఖానాలో ముస్లీం మహిళాలు, పెద్దలతో సాయంత్రం ఏర్పాటైన సమావేశంలో పలువురు వక్తలు యూనిఫాం సివిల్ కోడ్ విషయమై ప్రసండించారు. సంవిధానంలో 44వ అధికరణను ఉటంకిస్తూ యూనిఫాం సివిల్ కోడ్ కావాలని వాదించేవాళ్లు 25వ అధికారణలో 44వ అధికరణకు నిరాకరణ కూడా ఉందన్న విషయాన్ని గమనించాలన్నారు. ప్రస్తుతం ముస్లిం మహిళ అందరూ భద్రతతో నిజమైన స్వేచ్ఛాయుత జీవితాన్ని గడుపుతున్నారన్నారు. ముస్లిం పర్సనల్ లాను మార్చాలనే ప్రతిపాదన పాలనాపరంగా వైఫల్యం చెందినప్పుడు ప్రజల దృష్టికి మరల్చడానికి ప్రభుత్వం చేసే కుటిలయత్నం తప్ప, మరికటి కాదని పలువురు వ్యాఖ్యానించారు. సమావేశంలో జిల్లా మహిళా ఆర్గనైజర్ ఖానితా సల్మా, జిల్లా అధ్యక్షురాలు షరీఫా, ఎస్‌డీ రజియా, ఎండీ ఆయేషా, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## డిసెంబర్ 15కి అసెంబ్లీ భవన నిర్మాణంపూర్తి చేయాలి

**రాజధాని ప్రతినిధి- అమరావతి :** నూతన రాజధానిలో వెలగపూడిలో అసెంబ్లీ, శాసనమండలి భవన నిర్మాణం చురుగ్గాసాగుతోంది. తాత్కాలిక సచివాలయ ప్రాంగణంలోనే ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు. డిసెంబర్ 15కల్లా అసెంబ్లీ భవనం సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ధేశించింది. డిసెబర్ చివరి వారం లేదా జనవరి మొదటి వారంలో శీతాకాల సమావేశాలను వెలగపూడిలోనే నిర్వహించాలని ప్రభుత్వం సంస్థ ఎల్అండ్‌టీ పనులను వేగవంతం చేసింది. ఇప్పటికే రెండంచెల శాబ్లు పనులు పూర్తయ్యాయి. లోపల గోడల నిర్మాణం చురుగ్గా సాగుతోంది. మొదటి ప్లానును మార్చి, సీఎం చంద్రబాబు, స్పీకర్ డాక్టర్ కోడెలశివప్రసాదరావు, మండలి ఛైర్మన్ చక్రపాణి చేసిన సవరణ ప్రకారం నిర్మాణ పనులను చేపట్టారు. డూప్లేక్స్ తరహాలో నిర్మిస్తున్న ఈ భవనంలో అసెంబ్లీ, మండలి సమావేశాలు జరిగేటప్పుడు భద్రతా పరంగా ఏ లోపంరాకుండా నిర్మాణాలు సాగుతున్నాయి. అధికారులు, సందర్శకులకు సౌతభ్యంగా గదులు నిర్మిస్తున్నారు. గాలి, వెలుతురు, పచ్చదనం, రక్షణకు ప్రాధాన్యం కల్పించనున్నారు. ఈ భవనానికి ప్రత్యేకంగా ప్రహరీనిర్మించనున్నట్లు సమాచారం. తాత్కాలిక సచివాలయంలో ఉద్యోగులు విధులకు హాజరవుతుండడం, మంత్రులు కొలువైసమీక్షలు నిర్వహిస్తుండడంతో వెలగపూడిలో పాలన ఊపందుకుంది.

# 'యే దిల్ హై ముష్కిల్ ' పర్యవసానం

సినిమా




**బీజేపీ దేశాన్ని నాశనం చేస్తోంది : కేజ్రీవాల్**

**ఆ 'పరిహారాలు ' మాకక్కర్లేదు : సైనికాధికారులు**

**న్యూఢిల్లీ :** పాకిస్తానీ నటుడు ఫవాద్ ఖాన్ నటించిన 'యే దిల్ హై ముష్కిల్' చిత్రం విడుదల విషయంలో పరిణామాలు, మహారాష్ట్ర నిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) అధినతి రాజ్ థాక్రే ఆ చిత్ర రూపకర్తలకు విధించిన షరతులు, ఈ వ్యవమారంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మధ్యవర్తిత్వం వహించడంపై వివిధ వర్గాల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బీజేపీపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. "బీజేపీ దేశాన్ని నాశనం చేస్తోంది" అని ట్వీట్ చేశారు. ఆ సినిమా వ్యవహారంలో పరిష్కారాలు బలవంతపు డబ్బు వసూళ్ళలా ఉన్నాయన్నారు.

పాకిస్తాన్ కళాకారులను తమ సినిమాల్లో తీసుకున్న రూపకర్తలు సైనిక సంక్షేమ నిధికి రూ. అయిదు కోట్లు చెల్లించాలంటూ రాజ్ థాక్రే హుకుం జారీ చేయడాన్ని బాలీవుడ్ వర్గాలతోపాటు రాజకీయ పార్టీలు కూడా తప్పుపడుతున్నాయి. అలాగే , ఎంఎన్ఎస్ అధిపత్య ధోరణికి ఫడ్నవీస్ తలవంచారనీ, మహారాష్ట్రలో శాంతిభద్రలత నిర్వహణలో విఫలమయ్యారనీ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### సైన్యాన్ని రాజకీయాల్లోకి లాగొద్దు

ఇదిలావుండగా, సైన్యాన్ని రాజకీయల్లోకి లాగొద్దని సీనియర్, విశ్రాంత సైనికాధికారులు విజ్ఞప్తి చేశారు. పాకిస్తానీ కళాకారులను తమ చిత్రాల్లోకి తీసుకొనేవారు సైనిక సంక్షేమ నిధికి రూ. అయిదు కోట్లు మనస్తాపం కలిగించిందని పేర్కొంటున్నారు. " సైనిక సంక్షేమ నిధికి వచ్చే విరాళాలన్నీ స్వచ్ఛందం. బలవంతపు వసూళ్ళను అనుమతించేది లేదు. ఎలాంటి నిర్బంధం లేకుండా ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలివ్వాలనే మేము కోరుకుంటాం" అని సీనియర్ సైనికాధి కారి ఒకరు ఆదివారం చెప్పారు. ఈ రాజకీయాల్లోకి లాగినందుకు సైన్యం మనస్తాపానికి గురయిందన్నారు. " సైన్యం పూర్తిగా రాజకీయాలకు అతీతం. రాజకీయాల్లోకి దాన్ని లాగడం తప్పు" అని మరో సైనికాధికారి అన్నారు. "ఇలాంటి వాటిని మేం ఎప్పుడూ సమర్థించం" అని విశ్రాంత లెఫ్టినెంట్ గవర్నర్, మాజీ సైనిక కార్యదర్శి సయీద్ అటా హుస్సేన్ చెప్పారు. విశ్రాంతి ఎయిర్ వైస్ మార్షల్ మన్‌మోహన్ బహద్దూర్ కూడా ఈ వ్యవహారంపై ఘాటైన అభిప్రాయాలు వ్యక్తపరిచారు. విరాళాలను పరిశీలించడానికి. వాటిని తిరస్కరించడానికీ తమకు ఒక వ్యవస్థ ఉన్నదనీ, బయటి వ్యక్తులకు ఈ విషయంలో ఎలాంటి ప్రమేయం ఉండాలని తాము కోరుకోవడం లేదనీ సైనిక వర్గాలు వెల్లడించాయి.

# ముస్లిం మత చట్టాల్లో ప్రభుత్వ జోక్యం తగదు



మాట్లాడుతున్న అహెలశ్రీ సున్నతుల్ జమాత్ ఫోరం నాయకులు

**అహెలె సున్నతుల్ జమాత్ ఫోరం**

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** ముస్లిం పర్సనల్‌లా విషయంలో ప్రభుత్వం జోక్యం తగదని ఆంధ్రప్రదేశ్ అహెలె సున్నతుల్ జమాత్ ఫోరం కన్వీనర్ అబ్దుల్ ఖదీర్ రజ్వి హెచ్చరించారు. స్థానిక హోటల్‌లో ఫోరం ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు నుంచే ముస్లిం పర్సనల్ లా అమలులో ఉందన్నారు. షరియత్ చట్టం విషయంలో ముస్లిం మహిళలు సంతృప్తిగా ఉన్నారని చెప్పారు. షరియత్ దైవ నిర్దేశిత చట్టమని పేర్కొన్నారు. ఈ చట్టంలో ఎటువంటి మార్పులను అంగీకరించబోమన్నారు. బీజేపీ కామన్ సివిల్ కోడ్ అమలు చేయాలని ప్రయత్నిస్తోందన్నారు. తీన్ తలాక్ పేరిట రాద్ధాంతం చేయటం తగదన్నారు. కో-కన్వీనర్ మౌలానా మహమ్మద్ జీవితాలు గడుపుతున్నట్లు సచార్, రంగనాథ్ మిశ్రా కమిటీలు తమ నివేదికలో పర్కొన్నాయన్నారు. వెంటనే ఈ సిఫార్సులను అమలు చేయాలని కోరారు. లక్షలాది ఎకరాల వక్ఫ్ భూములు ఆన్యాక్రాంతమవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని నిలదీశారు. సమావేశంలో న్యాయవాది మాసూద్ ఆలీ జిన్నా, బాబా నజీరుద్దీన్, ఖలీలుల్లా, ఎస్‌ఏ రహ్మాన్, ముఖ్తార్ ఆలీ, మౌలానా, మజాహిర్ హుస్సేన్, రహీం, మత పెద్దలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ లక్ష్యం నెరవేరుద్దాం...

- 2 వందల కుటుంబాలకు ఒక బ్లాకు
- మండలలో 87 బ్లాకులు ఏర్పాటు
- అన్ని పంచాయతీలకు ఉంపింగ్ యార్డులు మంజురు.

**రాజధాని ప్రతినిధి ,( కొయ్యలగూడెం, అన్నంరెడ్డిసుబ్బారావు) :** స్వచ్ఛ భారత్ లక్ష్యం నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని , గ్రామాలలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు అమలుకు, చెత్త సేకరణకు వీలుగా ప్రతి పంచాయితీలోను 2 వందల కుటుంబాలకు ఒక బ్లాకు వంతున విభజస్తున్నట్లు ఎం.పి.డి.ఓ.ఎం.రాజు తెలిపారు. మండలంలోని మొత్తం 16 పంచాయతీలను 87 బ్లాకులుగా విభజించటం జరిగిందని చెప్పారు. ప్రతి బ్లాకులోని ఇళ్లనుంచి చెత్తను సేకరించి, దానిని డంపింగ్ యార్డుకు తరలించటం కోసం ఒక్కోబ్లాక్‌కు ఒక్కొక్కరిక్షాను అందచేయటం జరుగుతుందనిఆయన అన్నారు. మండలంలోని 16 పంచాయతీల అన్నింటికి డంపింగ్ యార్డులు నిర్మించటానికి పదిలక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని ఎం.పి.డి.ఓ చెప్పారు. పరింపూడిలో డంపింగ్ యార్డు నిర్మాణం పూర్తయిందని. మరో 5.పంచాయతీలలో యార్డుల నిర్మాణానికి పనులు ప్రారంభమయ్యాయని, మిగిలిన పంచాయతీలలో స్థలాల సమ్మస కారణంగా జాప్యం జరిగిందని చెప్పారు. డంపింగ్ యార్డులలోకి చేరిన చెత్తను తడి,పొడి చెత్తలను, గాజు, ఇతర వ్యర్థాలను వేరు చేయటానికి గ్రీన్ అంబాసిడర్లుగా ఉపాథిపథకం కూలీలను నియమించుకోవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పంచాయతీల జనాభాను బట్టి ప్రతివేయిమంది జనాభకు ఒక గ్రీన్ అంబాసిడర్‌ను నియమించవచ్చునని. వారికి ఉపాధి పథకం ద్వారా వేతనాలు చెల్లించటం జరుగుతుందన్నారు. అయితే వేరు చేసిన వివిధ రకాల చెత్తను ఉపయోగకరంగా, ఆదాయవనరులుగా తయారు చేయటానికి అవసరమైన యంత్రపరికరాలు సరఫరా కావలసి ఉందని ఎం.పి.డి.ఓ. రాజధాని ప్రతినిధిలో మాట్లాడుతూ చెప్పారు. మండలంలో అచ్యుతాపురం పంచాయతీని 2 బ్లాకులుగా, బయ్యనగూడెం పంచాయతీని 7 బ్లాకులుగా, బోడిగూడెంను 6బ్లాకులుగా, దిప్పకాయలపాడును 8 బ్లాకులుగా, గవరవరంను 5 బ్లాకులుగా, కన్నాపురంను 9 బ్లాకులుగా విభజించినట్లు మండల పంచాయతీల విస్తరణ, గ్రామిణ అభివృద్ధి అధికారి వి.సత్యనారాయణ వివరించారు. మంగపటి దేవిపేటను 2 బ్లాకులుగాను, నరసన్నపాలెంను 2బ్లాకులుగా, పరింపూడి పంచాయతీని 16 బ్లాకులుగాను, యర్రంపేటను 6 బ్లాకులుగాను విభజించినట్లు పేర్కొన్నారు. రాజవరం పంచాయతీని 7 బ్లాకులుగాను, రామానుజపురంను 4 బ్లాకులుగా, సరిపల్లిని 5 బ్లాకులుగాను, సేతంపేటను 2 బ్లాకులుగాను, వేదాంతపురం 2 బ్లాకులుగా పొంగుటూరును 4 బ్లాకులుగా విభజించినట్లు తెలిపారు. వీధులలో గాని, రోడ్లమీద గాని చెత్త వేసేవారికి 5 వందల రూపాయల వంతున జరిమానా విధించటం జరుగుతుందని మండల పి.ఆర్.అండ్.ఆర్.డి.ఇ.ఓ.సత్యనారాయణ పేర్కొన్నారు

# తెలుగు బాప్టిస్టు చర్చి ప్రధమ వార్షికోత్సవం




**రాజధాని ప్రతినిధి, మందడం :** మందడం తెలుగు బాప్టిస్టు చర్చి ప్రధమ వార్షికోత్సవం ఈ నెల 31న జరుగుతుందని పాస్టర్ కమలాకర్ తెలిపారు. 29,30లో సాయంత్రం 7 గంటల నుంచి సువార్త సభలు జరుగుతాయని, 31 ఉదయం 9 గంటలకు ప్రధమ వార్షికోత్సవ ప్రార్ధనలు జరిపి అనంతరం విందు నిర్వహిస్తున్నామన్నారు. తెలుగు బాప్టిస్టు చర్చి 1960లో చిన్న ఆలయంలో ప్రారంభించామని, అప్పట్లో పాస్టర్ డేవిడ్ వ్యాఖ్యోపదేశం చేసేవారని సంఘ పెద్దలు తెలిపారు. అప్పట్లో ఈ ఆలయం కోసం 12 సెంట్ల స్థలాన్ని వెలగపూడి వెంకాయమ్మ దగ్గరు కొన్నామని, దానిలో రెండు సెంట్లు రోడ్డుకు పోగా మిగతా 10 సెంట్లలో చర్చి ఉండేదని, ప్రస్తుతం మరో 5 సెంట్లు ఆక్రమణలకు గురయిందన్నారు. మందడం సమితి ప్రసిడెండుగా పనిచేసిన ఆలూరు నాగయ్య ఈ చర్చికి రాతి గోడలు కట్టించగా, పైన సీలింగ్ ను పులి నాగేశ్వరరావు నిర్మించారన్నారు. కాలక్రమంలో అదికూడా శిధిలావస్థకు చేరుకోవడంతో కలపాల జయప్రసాద్, పులిసుధాకర్, నందిగం మోషే, మరికొంతమంది పెద్దలు 2011లో ఈ చర్చినిర్మాణాన్ని ప్రారంభించి, 2015లో పూర్తి స్థాయి చర్చిని నిర్మించారన్నారు. వార్షికోత్సవ ప్రార్ధనల్లో రెవ.డా.ఆర్ జోసెఫ్,రెవ.టి నతానియేల్, రెవ. కలపాల అబ్రహాం, డా. దేవరాజు ఇండ్ల, జీఈపీ శాస్త్రి వ్యాఖ్యోపదేశం చేస్తారని చర్చి పెద్దలు తెలిపారు.

## అభద్రతాభావంలో బీజేపీ

- మళ్లీ తెరపైకి రామమందిర నినాదం
- ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మండిపాటు



**హైదరాబాద్ :** కేంద్రంలోని అధికార బీజేపీ పార్టీ అభద్రతాభావంలో ఉందని, అందుకే మళ్లీ తనపాత నినాదాన్ని తిరిగి తెరపైకి తెస్తోందని హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బీజేపీ కుట్రపన్నుతోందని, ఆ పార్టీకి నిర్మాణాత్మక అజెండా అంటూ ఏదిలేదని విమర్శించారు. యూపీలో 71 పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకొని అతి పెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ ప్రస్తుతం అభద్రతాభావలో ఉందని, అందుకే రామమందిరం నినాదాన్ని మళ్లీ నెత్తినెక్కించుకుందన్నారు. ఇక ఉత్తరప్రదేశ్‌లో అధికార సమాజ్‌వాదీ పార్టీని సైతం అసదుద్దీన్ విమర్శించారు. రాష్ట్రంలో ఎస్పీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పార్టీలో అంతర్గత విభేదాల మాట పక్కనపెడితే, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబోట్టుకోవడంలోనూ ఆ పార్టీ విఫలమైందన్నారు. ఇది ఆ పార్టీ పతనానికి దారి తీస్తుందని, పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రధాన సమస్యలను పరిష్కారించేందుకు అధికారపార్టీ చర్యలు చేపట్టలేదని విమర్శించారు. ఇటీవల యూపీలో పలు చోట్ల బహిరంగ సభలు నిర్వహించిన అసదుద్దీన్ రాబోయే ఎన్నికల్లో ఏఏ నియోజక వర్గాలనుంచి పార్టీ అభ్యర్థులను నిలబెట్టాలని అధ్యయనం చేస్తున్నట్టు సమాచారం.

## పర్సనల్ లా బోర్డులో కేంద్రం జోక్యం తగదు

**జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలపై ఒత్తిడి తేవాలి**

**రాజధాని ప్రతినిధి-గుంటూరు :** ముస్లిం పర్సనల్‌లా బోర్డు కేంద్ర ప్రభుత్వం జోక్యం తగదని ముస్లిం రాజకీయ, ప్రజా సంఘాలు, ఉలేమాలు అన్నారు. ముస్లిం పర్సనల్ లాలో కేంద్రం జోక్యం పై పాత బస్టాండ్‌లోని ప్రభుత్వ బాలుర ఉర్దూ ఉన్నత పాఠశాల అవరణలోని పరీక్షా భవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు తీసుకునే నిర్ణయాలకు మద్దతు ఇవ్వాలని ముస్లిం నాయకులు రాజకీయ పార్టీలపై ఒత్తిడి తేవాలని సమావేశంలో తీర్మానించారు. ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు ఎండి.కలీం అధ్యక్షత వహించారు. జమైత్ ఉలేమా జిల్లా అధ్యక్షుడు మౌలానా హబీబుల్లా ఖాస్మి మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఉందన్నారు. ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ ఎవరి ఆచారాలు వారివని, ఒకరి ఆచారాలపై రాజకీయ ఆటలు ఆడటం సరికాదన్నారు. ముస్లిం సోదరులు ఒకే మాట ఒకే బాట ఉండాలన్నారు. ముస్లింల ఆచారాలపట్ల ప్రపంచవ్యాప్తంగా ఎంతో గౌరవ ఉందన్నారు. తెదేపా ప్రధాన కార్యదర్శి లాల్‌వజీర్ మాట్లాడుతూ తెదేపా ముస్లింలకు అండగా ఉంటుందన్నారు. మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ఎండీ హిదాయత్ మాట్లాడుతూ స్త్రీల హక్కులు, ఔనత్యాన్ని ఇస్లాంలో ఎంతో చక్కగా రాశారని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే మస్తాన్‌వలీ మాట్లాడుతూ కేంద్రం చర్యలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అధ్యక్షత వహించిన ఎండి. కలీం మాట్లాడుతూ ముస్లిం కర్సనల్ లాపై కేంద్రం జోక్యంపై ముస్లిం సోదరులు అగ్రహంతో ఉన్నారన్నారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని అన్నారు. కామన్ సివిల్ కోడ్‌ను ఏకగ్రివంగా వ్యతిరేకించారు. ముస్లిం ప్రజా సంఘాల నాయకులు షేక్ ఖాజావలి, జమసాహెబ్, అక్బర్, షేక్ చాంద్‌బాషా, నసీర్‌అహ్మద్, గులాంరసూల్, అబ్దుల్‌వహిద్, ఉలేమాలు, మసీదు కమిటీ ప్రతినిధులు, రాజకీయ పక్షాల నాయకులు, మేధావులు పాల్గొన్నారు.

## నల్లధనం నివేదికలు వెల్లడించం

**న్యూఢిల్లీ :** దేశంలోనూ, విదేశల్లో మూడేళ్ల క్రితం భారతీయులు దాచిన నల్లధన నివేదికలు వెల్లడించడానికి ఆర్థిక మంత్రిత్వశాఖ నిరాకరించింది. వాటిపై వివరాలను తెలపడం పార్లమెంటు ఉల్లంఘన అవుతుందని మంత్రిత్వశాఖ పేర్కొంది. ఆర్‌టీఐ చట్టం 2005 సెక్షన్ 8(1) (సీ) ప్రకారం ఈ సమాచారాన్ని బహిర్గతం చేయలేమన్నారు. ఫైనాల్స్ స్టాండింగ్ కమిటీ ద్వారా దీనిని పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లాల్సిఉంది. ఢిల్లీకి చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పోలసీ (ఎన్ఐపీ ఎఫ్ పీ), నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్ఐఎఫ్ఎం)లు నల్ల ధనంపై నివేదికలు రూపొందించాయన్నారు. 2013 డిసెంబర్, 2014 జూలై, ఆగస్టులో ప్రభుత్వం నివేధికలను అందుకుందని సమాచార హక్కు చట్టపరిధిలో పీటీఐ వార్తాసంస్థ సంధించిన ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. నల్లధనం వ్యక్తులపై ఏ విధమైన చర్యలుతీసుకున్నారని ప్రశ్నించగా, ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. అధికారికంగాఇప్పటివరకు పెద్దమొత్తంలో నల్లధనం దాచిన వివరాలు అందలేదన్నారు. ఎన్‌డీఏప్రభుత్వం నల్లధన వెలికితీతకు ప్రయత్నిస్తోందని, ప్రస్తుతం, ఆదాయ ప్రకటన పథకం ద్వారారూ. 65, 250 కోట్లను వెలికితీశామన్నారు. దేశంలో 500 బిలియన్ల నుంచి 1,400 బిలియన్లవరకు బ్లాక్ మనీ ఉండవచ్చని, అంతర్జాతీయ సమగ్ర ఆర్థిక విభాగం అంచనా వేసిందన్నారు. విదేశాలకు వెళ్లిన చట్టవ్యతిరేక డబ్బు 462 బిలియన్లు ఉంటుందని భావిస్తున్నారు. అయితే ఈ గణాంకాలకు అధికారి ఆమోదముద్ర లేదని, కేవలం అంచాలను మాత్రమేనని ఆర్థిక మంత్రిత్వశాఖ తెలిపింది.

అతి త్వరలో దినపత్రికగా రానున్న
రాజధాని వార్తలు
పత్రికకు రాష్ట్రవ్యాప్తంగా
విలేకరులు కావలెను
94406 62699, 96768 44442

కరీమ్ ఏజెన్సీస్
సిమెంటు హోల్‌సెల్లర్స్
సనత్‌నగర్,విజయవాడ
KCP CEMENT
MAHA CEMENT
డీలర్ కె.సి.పి, విశ్వం,సువర్ణ,రాశి,జువారి,మహాసిమెంట్స్
బ్రాంచి : ఆర్.టి.సి. కాలనీ ఎదుట,
పంటకాలువ రోడ్డు,పటమట విజయవాడ
99491 01047, 97047 57617, 89787 15895

శ్రీ కల్కి అందరివారు
విశ్వశాంతి ధర్మ స్థాపకులు,దైవ సత్యస్వరూపి,
లోక రక్షకులు జగద్గురువులు శ్రీ కల్కి
ఎం.బేగ్
8143307812
కలియుగ కాల ప్రమాణము 4,32000 సంవత్సరాలు
3658 వ సంగ్రీ॥ శ॥ 570 సం॥లో వచ్చారు. శ్రీ కల్కి
అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వారు
కలియుగము మహా మంత్రమునకు సామ వేదములో
హా హా 1 లా ఇలాహా
హూ హూ 2 ఇల్లల్లాహు
హీ హీ 3 మొహమ్మదుర్ రసూలుల్లాహి
ఎవరూ నరకాని పోకుండా స్వర్గానికి వెళ్లాలనే ఆకాంక్షిస్తూ..

దీపావళి శుభాకాంక్షలు
అభివృద్ధి పథంలో కన్నాపురం పంచాయితీ
కొయ్యలగూడెం(మండలం)

పంచాయితీ, ఉపాధి పథకం నిధులు రూ.46 లక్షలతో సి.సిరోడ్డు నిర్మాణం,
ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు మంజూరు చేసిన నిధులు
రూ.20లక్షలతో సి.సి.రోడ్లు, కన్నాపురం-మహాదేవపురం రోడ్డుకు
ఎమ్మెల్యే కృషితో రూ.58 లక్షలు మంజూరు..
పంచాయితీ అభివృద్ధికి నిధులు ఇచ్చి సహకరిస్తున్న ఎమ్మెల్యేగారు,
ఇతర ప్రజా ప్రతినిధులు నాయకులకు ధన్యవాదములు
ఎం.వెంకటేశ్వరరావు
సర్పంచ్ మరియు
వార్డు సభ్యులు
ఎం.రాధ
పంచాయితీ కార్యదర్శి(ఎఫ్ఎసి)
కన్నాపురం మరియు సిబ్బంది

శ్రద్ధాంజలి

ప్రేమానురాగాలను మా అందరికి పంచి కుటుంబ శ్రేయస్సు
కోసం అహర్నిశలు శ్రమించిన మీరు
మా నుండి దూరమైనప్పటికి మీ మధుర
జ్ఞాపకాలు మరువలేము.
మీ ఆత్మకు శాంతి చేకూరాలని..
భగవంతుని ప్రార్థిస్తూ....
ఆకుల శ్రీనివాసరావు
విజయవాడ
బాను,పండు,కుమార్
కుటుంబసభ్యులు
శ్రేయోభిలాషులు , అభిమానులు

# మోడీ విదేశీ వ్యామోహం

విదేశీ వస్తువులను బహిష్కరించమని గాంధీ మహాత్ముడు ఎప్పుడో పిలుపునిచ్చారు. ప్రస్తుత రాజకీయనా యకులు ఆ పిలుపుకు విలువనియ్యకపోగా, విదేశం నుంచే అన్ని దిగుమతి చేసుకుంటున్నారు. పిల్లలను విదేశాల్లోనే చదివిస్తున్నారు. ఎందరో వాసిగల వైద్యనిపుణులు ఇక్కడుండగా, విదేశాల్లో చికిత్స తీసుకుంటున్నారు. అంతే కాదు ... అక్కడ వస్తువులంటే వారికి బలే మోజు ...

నేనొక ఛాయ్‌వాలాను... చాల సింపుల్‌గా ఉంటాను... ఈ దేశంలో డబ్బులేని వాళ్లకూడా ప్రధాని అవ్వగలరు అంటానికి నేనే నిదర్శనం అని చెప్పే ప్రధాని మోడీ పెట్టుకునే కళ్ల జోడు ఇటలీ కంపెనీది. ఖరీదు రూ. 50 వేలు, చేతిగడియారం స్విట్జర్లాండుది రూ. 1లక్షా 50 వేలు, ఆయన పెన్ను జర్మనీది రూ. 50 వేలు, కారు బీఎం డబ్ల్యూ ఆది జర్మనీది ఖరీదు రూ. 5 కోట్లు. మోడీకి పేరుతెచ్చిన మేక్ ఇన్ ఇండియా డిజైన్ చేసింది అమెరికా వీడెన్ కంపెనీ. దానికి రూ. 11.52 కోట్లు చెల్లించారు. రూ. మూడువేల కోట్లతో 182 మీటర్ల ఎత్తుతో నిర్మించనున్న పటేల్ కాంస్య విగ్రహం కాంట్రాక్టును చేజిక్కించుకుంది లార్సెన్స్ అండ్ టోబ్రా చైనా కంపెనీ .. ఇక ఆయన విదేశాలకు వేసుకెళ్లే సూట్ల ఖరీదైతే చెప్పనేలేం...



ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన సూట్ గిన్నిస్ రికార్డ్సులో చోటు దక్కించుకుంది. వేలంలో అత్యంత ఎక్కువ ధరకు అమ్ముడుపోయిన సూట్‌గా మోదీ సూట్ రికార్డు సృష్టించింది. వేలంలో మోదీ ధరించిన సూట్‌ను గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన వజ్రాల వ్యాపారి లాల్జీ పటేల్ రూ. 4,31,31,311(రూ. 4.31కోట్ల)కు కొనుక్కున్నారు. 2015 ఫిబ్రవరి 20న ఈ వేలం జరిగింది. అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా భారత్ వచ్చిన సందర్భంగా దిల్లీలో ఒబామాతో సమావేశమైనప్పుడు మోదీ ఈ సూట్ ధరించారు. 'నరేంద్ర దామోదర్‌దాస్ మోదీ' అనే అక్షరాలు నిలువు గీతలుగా కనిపించేలా నేయించి కుట్టించిన ప్రత్యేకమైన సూట్ ఇది. ఈ సూట్ తయారీకి రూ. 10లక్షలు అయినట్లు వార్తలు రావడంతో అప్పట్లో ప్రతిపక్ష పార్టీల నుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి. నిజానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఎన్ని దేశాలు తిరిగినప్పటికీ ఆయనకు ప్రత్యేక సూట్లు ఏవీ ఉండేవికావు, పార్లమెంటుకు కూడా వాటినే వేసుకొచ్చేవారు. అయినంత మాత్రాన ఆయన గౌరవం ఏమీ తరిగిపోలేదు. అమెరికా అధ్యక్షుడు వచ్చే ఏడాదితో పదవీ కాలం ముగియనుం డటంతో ఆయన వివిధ దేశాధిపతుల సమావేశ ఫొటోలను ప్రదర్శించారు. అందులో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ఆయన భార్య గురుశరణ్‌కౌర్‌లను ఒబామా దంపతులు సాదరపూర్వకంగా స్వాగతించే ఫొటో వీక్షకులను ఆకర్షించిం దనడంలో సందేహం లేదు. విదేశీ వస్తువులను బహిష్కరించాలి, ఈ దేశాన్ని పాతర వేయాలని ఆవేశపడే నాయకులు, వారి అనుచరగణం ఆచరించి, ప్రజలకు పిలుపు నివ్వాలని దేశపౌరులు కోరుతున్నారు.

# జర్నలిజం అంటే ఏమిటి ?

- కార్పొరేట్ జర్నలిస్టులకే భద్రతా ?
- నిజాలు వెలికి తీసేవారికి భద్రత కరువేనా ?

ప్రజాస్వామ్యానికి నాలుగోస్థంభం పత్రికలు, అవి గొంతులేని ప్రజలకు వాణిగా ప్రతిధ్వనించాలి. అయితే కార్పొరేట్ జర్నలిజం విస్తరించాక పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ప్రజలకు వాస్తవాలను అందించడం పోయింది. రాజకీయ నాయకులకు బాకాగా మారాయి.

దేశంలో వార్తాపత్రికలను స్వాతంత్ర్యానికి ముందు, తర్వాతగా విభజించాలి. వార్తాపత్రికల అధిపతులు లేదా సంపాదకులు స్వాతంత్ర్య సాధనే లక్ష్యంగా అహరహం శ్రమించి, ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చి పోరాట బాట పట్టేవిధంగా వార్తలు అందించేవారు. దీనికోసం వారు అనేక కష్టాలు నష్టాలు చవిచూడటమే కాకుండా వారి ఆస్తులను కూడా కోల్పాయారు.

స్వాతంత్ర్యం వచ్చాక పరిస్థితి మారి పోయింది. డెబ్బయ్యో దశకం వరకు విలువలు పాటించినా ప్రస్తుత పరిస్థితి మరిపోయింది. సంపాదకత్వం సంపాదనగా మారిపోయింది. ఏ ప్రభుత్వానికి అండగా ఉండాలి. బిజినెస్ ఎంతగా పెంచుకోవాలి. ఎవరిని ఎక్కడ నొక్కితే ఎంత వస్తుంది ? ఇదే జర్నలిజం అయిపోయింది. అంతేగాని, ప్రజలకు ఏంకావాలి? వారేం కోరుతున్నారు అనేది మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. అంటే అందరూ అలానే లేరు.. ప్రజల కోసం నాణ్యమైన జర్నలిజం అందించేందుకు పాటుపడ్డవారు చాలా మంది ఉన్నారు. అనేక రాజకీయ కుంభకోణాల్ని బయట పెట్టి ప్రాణాలను అర్పించిన వారు ఎంతమందో ఉన్నారు. వారి కేసులు కోర్టులో దిక్కూమొక్కూ లేకుండా పడిఉన్నాయి. దానిలో ఒకటి రాజ్‌దియో రంజన్‌ది. ఈ కేసును త్వరలో పరిష్కరించాలని సుప్రీంకోర్టుకూడా ఆదేశించింది. బీహార్ అధికార పక్షం రాజకీయ నాయకులు ఆయన్ని మట్టుబెట్టిన ఆధారాలున్నా న్యాయం జరగడం లేదు. ఇదీ నిజమైన జర్నలిస్టుల పరిస్థితి...

అయితే కార్పొరేట్ జర్నలిజం వేళ్లూనుకున్నాక పరిస్థితి చాలా మార్పు వచ్చింది. వారు చెప్పిందే వేదం..



ఆర్నాబ్ గోస్వామి

వారి ఛానల్ గాని పేపర్‌గాని కేవలం కార్పొరేట్ రంగం వార్తలే వేస్తాయి. అవే జనాలు చదువుకోవలి. పెరుగుతున్న దారిద్ర్యం, నిరుద్యోగం, మత దురహంకారం, పల్లెల్లో వాస్తవ పరిస్థితులు

నగరాల్లోని మురికి వాడలు వీరికి పట్టం.. ఎంతవరకు కార్పొరేట్ సమస్యలు, రాజకీయనాయకుల విదేశీయాత్రలు సెన్సెక్స్ ఇవే వార్తలుగా మారాయి. వారి వాదనలు, సంవాదనలు, చర్చలు రాజకీయాలుగా కుదించబడ్డాయి. వీరికే ప్రభుత్వ ప్రోత్సాహం, ఆదరణ లభిస్తోంది. అందుకు తాజా ఉదాహరణ టైమ్స్ నౌ న్యూస్ ఛానెల్ చీఫ్ ఎడిటర్ ఆర్నాబ్ గోస్వామి... అతనికి కేంద్ర ప్రభుత్వం 22 మంది సిబ్బందితో వై కేటగిరి భద్రతను కల్పించింది. అయితే ఈయనకు ముందే భద్రత పొందిన జర్నలిస్టులు ఉన్నారు. బీజేపీ ఎంపీ, పంజాబ్ కేసరి పత్రిక యజమాని అశ్విని కుమార్ చోప్రాకు దేశంలోనే అత్యంత ఉన్నతమైన 'జెడ్ ప్లస్' కేటగిరీ భద్రతను కల్పించారు. ఆర్నాబ్ స్వామికన్నా చోప్రా భద్రతకు 16 మంది సెక్యూరిటీ సిబ్బంది ఎక్కువగా ఉన్నారు. పంజాబ్‌లో ఖలిస్థాన్ ఉద్యమం తీవ్రంగా ఉన్న రోజుల్లో ఆయన తాత లాలా జగత్ నారాయణన్ 1981లో, ఆయన తండ్రి రమేశ్ చందర్ 1984లో హత్యకు గురయ్యారు. మరి అలాంటి ముప్పు ఇప్పుడు చోప్రాకు లేకపోయినా కేంద్ర ప్రభుత్వం ఆయనకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను కొనసాగిస్తున్నారు.

దౌర్జన్యంగా డబ్బు దండుకున్నారన్న కేసులో మాజీ కాంగ్రెస్ ఎంపీ, పారిశ్రామికవేత్త నవీన్ జిందాల్ నుంచి ముప్పుందన్న కారణంగా జీ న్యూస్ ఎడిటర్ సుధీర్ చౌదరికి 'ఎక్స్' కేటగిరీ కింద నలుగురు సెక్యూరిటీ గార్డులతో భద్రతను ఏర్పాటు చేశారు.

అయితే ఆర్నాబ్ ప్రాణాలకు మాత్రమే ముప్పు ఉందా ? న్యూస్ అవర్‌లో చర్చించే వారందరికీ ముప్పు ఉందా అన్న విషయాన్ని ఎవరూ బయట పెట్టడం లేదు... పాక్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసినందుకా ఇంకా ఏమైనా కారణాలు ఉన్నాయా ? అనేది తెలియాల్సి ఉంది. నిజానికి క్వశ్చన్ అవర్‌లో ఆర్నాబ్ తానేదో సూపర్ పవర్‌లాగా ఉన్నత విద్యావంతులను కూడా క్రిమినల్‌గా చూస్తూ గొంతు పెంచి చిన్నబుచ్చుతుండటం చాలా మందికి వెగటు పుట్టిస్తుంది.

2010 సంవత్సరం నుంచి దేశంలో 22 మంది జర్నలిస్టులు హత్యకు గురయ్యారు. వారంతా తమ ప్రాణాలకు ముప్పుందంటూ ఎంత మొత్తుకున్నా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదు. జగేంద్ర సింగ్ అనే జర్నలిస్ట్ గత జూన్ నెలలో తన ప్రాణాలకు ముప్పుందంటూ అధికారులకు మొరపెట్టుకున్నా, ఫేస్‌బుక్‌లో తనకున్న ప్రాణాపాయాన్ని తెలియజేసినా పట్టించుకోలేదు. ఫలితంగా గతేడాది జూన్ నెలలో జగేంద్ర సింగ్ హత్యకు గురయ్యారు. ప్రభుత్వం ఈ జర్నలిస్టులందరికి భద్రత కల్పించి ఉన్నట్టయితే వీరంతా నేడు బతికి ఉండేవారే...కదా

## మైక్రోసాఫ్ట్ నుంచి తొలి డెస్క్‌టాప్ పీసీ

ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్ పీసీలు వచ్చాక డెస్క్‌టాప్ కంప్యూటర్ల వాడకం తగ్గుముఖం పట్టింది. కార్యాలయాల్లో, ఇళ్లల్లోనూ డెస్క్‌టాప్‌ల స్థానాన్ని ల్యాపీలు ఆక్రమించేస్తున్నాయి. అందుకే ప్రస్తుతం దిగ్గజ సంస్థలన్నీ నాజూకైన ల్యాప్‌టాప్‌లను, ట్యాబ్లెట్లను మార్కెట్‌లోకి తీసుకొచ్చేందుకు పోటీపడుతున్నాయి. కానీ.. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ మాత్రం అందుకు భిన్నంగా డెస్క్‌టాప్ కంప్యూటర్లపై దృష్టి పెట్టింది. తన నాలుగు దశాబ్దాల ప్రస్థానంలో తొలి డెస్క్‌టాప్ పీసీని ఆవిష్కరించింది. ఆకట్టుకునే డిజైన్.. అదుతేమైన ఫీచర్లు కలిగి ఉన్న ఈ కంప్యూటర్ పేరు 'సర్ఫేస్ స్టూడియో'. ఇన్నాళ్లూ హైఎండ్ డెస్క్‌టాప్ కంప్యూటర్లు అంటే ఆపిల్ 'ఐమ్యాక్' పీసీలే గుర్తొచ్చేవి. వాటిని కొనాలంటే సామాన్యులు ఒకటికి రెండు సార్లు ఆలోచించాల్సిందే. ఇప్పుడు ఐమ్యాక్‌లకు దీటుగా 'సర్ఫేస్ స్టూడియో'ను ఆవిష్కరించింది మైక్రోసాఫ్ట్. ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లు.. వీడియో ఎడిటర్లకు బాగా సూటయ్యే ఈ క్రేజీ డెస్క్‌టాప్ ప్రారంభ ధర ఎంతో తెలుసా? అక్షరాలా మూడు వేల డాలర్లు!(మన కరెన్సీలో రూ. 2లక్షలకు పైనే).



## రైతులను మోసం చేస్తే జైలుకే: చంద్రబాబు

**రాజధాని ప్రతినిధి, విజయవాడ:** రైతులను మోసం చేసి నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారులను జైలుకు పంపుతామని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. శుక్రవారం ఉదయం విజయవాడలోని తన నివాసం నుంచి వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులతో సీఎం టెలీకానారేన్స్ నిర్వహించారు. రాబోమే ఫిబ్రవరిలో గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో కూడా రెయిన్ గన్స్ వినియోగించాలి, రక్షణతడులిచ్చి పంటలు కాపాడాలన్నారు. పశుగ్రాసం విత్తనాలు సరఫరా చేసి వేసవిలో కొరతలేకుండా చూడాలని, సబ్సిడీ ధరలకు పశుగ్రాసం సరఫరా చేసి పశుపోషకులకు అండగా ఉండాలని సూచించారు. నరేగా కింద రూ.100 కోట్ల బడ్జెట్ వినియోగించుకుని పశుగ్రాసం సాగు చేయలన్నారు. రాష్ట్రంలో వర్షపాతం లోటు 19శాతం ఉందని.. అయిన ఖరీఫ్‌లో 96శాతం పంటుల సాగయ్యేలా చేశామని సీఎం వివరించారు. వ్యవసాయం, అనుంబంధ రంగాల ప్రగతిపై జిల్లాలకు గ్రేడింగ్ ఇవ్వాలని, ఎక్కడ సమస్య ఉంటే అక్కడ పరిష్కరించాలని అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

డెవలప్‌మెంట్ కోసం
రాజధాని అమరావతి ప్రాంతంలో
డెవలప్‌మెంట్ కోసం భూమి కావాలన్నా
లేక భూమి ఇవ్వాలన్నా
సంప్రదించండి
96768 44442




Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18